విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో

పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181

8309605189



# మనవార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET

MANA VAARTHA

Telangana | సంపుటి: 1, సంచిక: 228 | volume: 1, Issue: 228 | మంగళవారం 17 మార్చి 2026 పేజీలు : 8 వెల : 3.00


## వంటగ్యాస్ కొరత లేదని కేంద్రం స్పష్టం



**న్యూఢిల్లీ:** దేశంలో వంటగ్యాస్ కొరత ఉందన్న ప్రచారంపై కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. గృహ వినియోగదారులకు వంద శాతం ఎల్పీజీ గ్యాస్ సిలిండర్లు అందుబాటులో ఉన్నాయని స్పష్టం చేసింది. అన్ని రాష్ట్రాల్లోనూ గృహ అవసరాలకు సరిపడేంత ఎల్పీజీ నిల్వలు ఉన్నాయని వెల్లడించింది. ప్రజలు ఎలాంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని కేంద్రం తెలిపింది.దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ సరఫరా కూడా సమృద్ధిగా ఉందని ప్రభుత్వం స్పష్టం చేసింది. దేశంలోని అన్ని చమురు శుద్ధి కర్మాగారాలు పూర్తి సామర్థ్యంతో పనిచేస్తున్నాయని వెల్లడించింది. ఇంధన సరఫరాలో ఎలాంటి అంతరాయం లేదని, కొరతకు సంబంధించిన వార్తలు అసత్యమని కేంద్రం పేర్కొంది. పర్షియన్ గల్ఫ్ ప్రాంతం నుంచి బయలుదేరిన "శివాలిక్" ఎల్పీజీ క్యారియర్ హర్మూజ్ జలసంధిని విజయవంతంగా దాటి భారతదేశానికి సమీపానికి చేరుకుందని ప్రభుత్వం తెలిపింది. ఈ క్యారియర్ నేడు సాయంత్రం ఐదు గంటల సమయంలో భారత్ చేరుకునే అవకాశం ఉందని వెల్లడించింది. దీంతో దేశానికి మరింత ఎల్పీజీ సరఫరా అందుబాటులోకి రానుంది. పశ్చిమాసియా ప్రాంతంలో ఉన్న భారత నౌకల పరిస్థితిని ప్రభుత్వం నిరంతరం సమీక్షిస్తున్నట్లు తెలిపింది. ప్రతి నౌకలోని సిబ్బందితో ఎప్పటికప్పుడు సంప్రదింపులు కొనసాగుతున్నాయని వెల్లడించింది. పర్షియన్ గల్ఫ్ ప్రాంతంలో ప్రస్తుతం 611 మంది సిబ్బందితో 22 భారతీయ జెండా కలిగిన నౌకలు ఉన్నాయని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది.

## గన్ పార్క్ వద్ద బీఆర్ఎస్ నిరసన



**హైదరాబాద్:** బడ్జెట్ సమావేశాల ప్రారంభం సందర్భంగా గన్ పార్క్‌లోని అమరవీరుల స్థూపానికి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నివాళులు అర్పించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు నేతృత్వంలో పార్టీ నాయకులు అమరవీరుల స్మారక స్థూపం వద్ద పుష్పాంజలి ఘటించి నివాళులు సమర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమం అనంతరం బీఆర్ఎస్ నాయకులు ప్రభుత్వ విధానాలపై నిరసన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో ప్రకటించిన ఆరు హామీలకు చట్టబద్ధత కల్పించాలని, వాటి అమలుకు బడ్జెట్‌లో తగిన నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ప్లకార్డులు ప్రదర్శిస్తూ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు.రైతుల సమస్యలను పట్టించుకోవడం లేదని ఆరోపిస్తూ బీఆర్ఎస్ నాయకులు నినాదాలు చేశారు. "రైతులకు వెన్నుపోటు, రాహుల్‌కు వెయ్యి కోట్లు", "రాహుల్ బంధు కాదు, రైతు బంధు కావాలి" అంటూ ప్రభుత్వంపై విమర్శలు చేశారు. రైతుల సంక్షేమాన్ని విస్మరించారని వారు ఆరోపించారు. పెన్షన్ల పెంపుపై ఇచ్చిన హామీలను ప్రభుత్వం మరిచిపోయిందని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. పేద ప్రజల పరిస్థితి మరింత కష్టంగా మారిందని విమర్శించారు. అలాగే మహిళల కోసం ప్రకటించిన మహాలక్ష్మి పథకం అమలులోనూ ప్రభుత్వం విఫలమైందని పేర్కొన్నారు. బడ్జెట్ సమావేశాల సమయంలో ప్రజల సమస్యలను సభలో ప్రస్తావించి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తామని బీఆర్ఎస్ నాయకులు తెలిపారు. ఎన్నికల హామీలను అమలు చేయకపోతే ప్రజల తరఫున పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

## పలు రాష్ట్రాల ఎంపీలతో రాష్ట్రపతి భేటీ



**న్యూఢిల్లీ:** భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నేడు రాష్ట్రపతి భవన్‌లో పలు రాష్ట్రాలకు చెందిన పార్లమెంట్ సభ్యులకు ప్రత్యేక అల్పాహార విందును ఏర్పాటు చేశారు. రాష్ట్రపతి భవన్ సాంస్కృతిక కేంద్రంలో జరిగిన ఈ కార్యక్రమానికి దేశంలోని వివిధ ప్రాంతాల ప్రతినిధులు హాజరయ్యారు. ఉభయ సభలకు చెందిన ఎంపీలతో రాష్ట్రపతి నేరుగా ముచ్చటించి, వివిధ అంశాలపై చర్చించారు. దేశ ప్రథమ పౌరురాలు ఎంపీలతో ఇటువంటి ఆత్మీయ సమావేశాలు నిర్వహించడం ప్రజాస్వామ్య వ్యవస్థలో ఒక ఆహ్లాదకరమైన పరిణామంగా రాజకీయ వర్గాలు అభివర్ణిస్తున్నాయి. ఈ విందులో ప్రధానంగా తెలంగాణ, పశ్చిమ బెంగాల్, తమిళనాడు మరియు ఒడిశా రాష్ట్రాలకు చెందిన పార్లమెంట్ సభ్యులు పాల్గొన్నారు. వీరితో పాటు గోవా, పుదుచ్చేరి వంటి రాష్ట్రాల ప్రతినిధులు కూడా హాజరై రాష్ట్రపతితో తమ అభిప్రాయాలను పంచుకున్నారు. వివిధ భాషలు, సంస్కృతులకు నిలయమైన భారతదేశంలోని భిన్నత్వాన్ని ప్రతిబింబించేలా ఈ సమావేశం సాగింది. తమ ప్రాంతాల అభివృద్ధి మరియు ప్రజా సమస్యలను రాష్ట్రపతి దృష్టికి తీసుకెళ్లేందుకు ఈ వేదిక ఎంపీలకు ఒక మంచి అవకాశంగా నిలిచింది. ఈ భేటీకి సంబంధించిన ఫోటోలను రాష్ట్రపతి అధికారిక సోషల్ మీడియా ఖాతా ద్వారా పంచుకున్నారు. ముగింపులో, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఎంపీలందరికీ ధన్యవాదాలు తెలుపుతూ దేశాభివృద్ధిలో వారి పాత్ర కీలకమని గుర్తు చేశారు. ప్రజా సేవలో నిరంతరం నిమగ్నమై ఉండాలని ఆమె వారికి సూచించారు. ఈ విందు కార్యక్రమం జాతీయ సమగ్రతను చాటిచెప్పేలా ఉందని పాల్గొన్న సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. దేశంలోని వివిధ రాష్ట్రాల మధ్య సత్సంబంధాలను పెంపొందించడంలో ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని భావిస్తున్నారు. ఈ భేటీ ద్వారా ఢిల్లీ వేదికగా వివిధ రాష్ట్రాల రాజకీయ కోణాలు ఒక్కచోట చేరినట్లయింది.

## ఎమ్మెల్యే తల్లి ఆరోగ్యం తెలుసుకున్న హరీష్ రావు




**-అపోలో ఆసుపత్రిలో పరామర్శించిన మాజీ మంత్రి...**

**-చికిత్స వివరాలు తెలుసుకున్న నాయకులు...**

**-త్వరగా కోలుకోవాలని ఆకాంక్ష...**

**హైదరాబాద్:** పటాన్చెరు శాసన సభ్యుడు గూడెం మహిపాల్ రెడ్డి తల్లి గూడెం మాణెమ్మను రాష్ట్ర మాజీ మంత్రి, సిద్దిపేట శాసన సభ్యుడు తన్నీరు హరీష్ రావు పరామర్శించారు. అనారోగ్యంతో హైదరాబాద్‌లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆమెను సోమవారం ఉదయం ఆయన కలిసి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పారు.గూడెం మాణెమ్మ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో చికిత్స పొందుతున్నట్లు తెలిసింది. ఆమెకు అందుతున్న వైద్య సేవల గురించి హరీష్ రావు వైద్యులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఆమె త్వరగా కోలుకోవాలని దేవుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మరియు వారి కుటుంబ సభ్యులకు హరీష్ రావు ధైర్యం చెప్పారు. ఇలాంటి సమయంలో ధైర్యంగా ఉండాలని సూచించారు. కుటుంబానికి అవసరమైన మద్దతు అందిస్తామని తెలిపారు.హరీష్ రావుతో పాటు దుబ్బాక శాసన సభ్యుడు కొత్త ప్రభాకర్ రెడ్డి, నర్సాపూర్ శాసన సభ్యురాలు సునీత లక్ష్మారెడ్డి కూడా ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. వారు కూడా మాణెమ్మ ఆరోగ్యం గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. మాణెమ్మ త్వరగా కోలుకుని ఇంటికి చేరాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన పార్టీ నాయకులు, కార్యకర్తలు కూడా ఆమె ఆరోగ్యం మెరుగుపడాలని ప్రార్థనలు చేశారు.

## నేపాల్‌లో పెట్రో మంటలు




**కాఠ్మాండు:** పశ్చిమాసియా ప్రాంతంలో ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికా దాడులు కొనసాగుతుండగా ఇరాన్ ప్రతిదాడులతో పరిస్థితులు మరింత ఉద్రిక్తంగా మారాయి. ఈ యుద్ధ ప్రభావం ప్రపంచ ఆర్థిక వ్యవస్థలపై తీవ్రంగా పడుతోంది. ముఖ్యంగా ఇంధన రంగంపై దీని ప్రభావం ఎక్కువగా కనిపిస్తోంది. ముడి చమురు సరఫరా వ్యవస్థలో అంతరాయాలు ఏర్పడటంతో అనేక దేశాల్లో ఇంధన ధరలు పెరుగుతున్నాయి. తాజా పెంపుతో పెట్రోల్ ధర లీటరుకు 31 రూపాయలు పెరిగి ఇప్పుడు 188 రూపాయలకు చేరుకుంది. డీజిల్ ధర లీటరుకు 54 రూపాయలు పెరిగి 196 రూపాయలకు చేరింది. అలాగే ఎల్పీజీ గ్యాస్ సిలిండర్‌పై కూడా భారీగా ధర పెంచారు. ఒక్కో సిలిండర్‌పై 296 రూపాయల పెంపుతో ఇప్పుడు ధర 2,126 రూపాయలకు చేరింది. ఫిబ్రవరి 28న ఇరాన్ సుప్రీం నేత అలీ ఖమేనీ మరణం తర్వాత పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మరింత పెరిగినట్లు అంతర్జాతీయ విశ్లేషకులు చెబుతున్నారు. ముడి చమురు దిగుమతులపై ఎక్కువగా ఆధారపడే నేపాల్ వంటి దేశాలకు ఈ పరిస్థితి మరింత భారంగా మారింది. ప్రస్తుత సంక్షోభ సమయంలో ఇంధన సరఫరాను కొనసాగిస్తున్న ఇండియన్ ఆయిల్ సంస్థకు నేపాల్ ప్రభుత్వం కృతజ్ఞతలు తెలిపింది. భారత్‌లో ప్రస్తుతం ఇంధన ధరలు స్థిరంగా ఉన్నప్పటికీ సరిహద్దు దాటితే మాత్రం పెట్రో ధరలు భారీగా పెరిగి ప్రజలను ఆందోళనకు గురిచేస్తున్నాయి.

## ఢిల్లీ కేంద్రంగా గూఢచర్య ముఠా బట్టబయలు



**న్యూఢిల్లీ:** దేశ రాజధాని ఢిల్లీ కేంద్రంగా పనిచేస్తున్న భారీ గూఢచర్య ముఠాను పోలీసులు బట్టబయలు చేశారు. ఈ గూఢచర్య నెట్‌వర్క్ వెనుక పాకిస్థాన్ హస్తం ఉన్నట్లు ఘజియాబాద్ పోలీసులు తమ విచారణలో గుర్తించారు. ఢిల్లీ కంట్ రైల్వే స్టేషన్‌లో రహస్యంగా కెమెరా అమర్చి అక్కడి భద్రతా ఏర్పాట్లు, కదలికలను వీడియో రూపంలో పాకిస్థాన్‌లోని హ్యాండ్లర్లకు పంపుతున్నట్లు తేలడంతో ఈ ఘటన తీవ్ర కలకలం రేపుతోంది. ఈ కేసులో భాగంగా పోలీసులు ఆరుగురిని అరెస్ట్ చేశారు. పాకిస్థాన్‌లోని హ్యాండ్లర్ల నుంచి వాట్సాప్ ద్వారా ఆదేశాలు అందుకుని దేశంలోని సున్నితమైన ప్రాంతాల సమాచారాన్ని అందజేస్తున్నట్లు నిందితులు విచారణలో అంగీకరించారు. ఒక్కో పనికి పదివేల నుంచి పదిహేనువేల రూపాయల వరకు తీసుకున్నట్లు వారు వెల్లడించారు.ముంబై, ఢిల్లీ-ఎన్‌సీఆర్ ప్రాంతాల్లోని రైల్వే స్టేషన్లు, రైల్వే రక్షణ దళం, ప్రభుత్వ రైల్వే పోలీసుల మోహరింపు పాయింట్లు, రక్షణ శాఖ కార్యాలయాలు, భద్రతా సంస్థల కదలికలను వీడియో రూపంలో చిత్రీకరించి పంపినట్లు పోలీసులు గుర్తించారు. నిందితుల వద్ద నుంచి ఎనిమిది మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. భారతీయ న్యాయ సంహితతో పాటు అధికార రహస్యాల చట్టంలోని పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. నిందితులు కొంత సమాచారం తొలగించినట్లు తెలిసి, ఆ డేటాను తిరిగి పొందేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. ఈ నెట్‌వర్క్‌ను విస్తరించేందుకు మరికొంత మందిని కూడా నియమించుకునే ప్రయత్నం చేసినట్లు విచారణలో బయటపడింది. ఢిల్లీ కంట్ వంటి కీలక రైల్వే స్టేషన్ నుంచి నేరుగా విదేశాలకు లైవ్ ఫుటేజ్ చేరడం తీవ్ర ఆందోళనకరమని అధికారులు పేర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో కీలక ప్రాంతాల్లో భద్రతా ఏర్పాట్లను మరింత కట్టుదిట్టం చేశారు.

## రూ. 21.50 లక్షలతో కొత్త వాహనాల కొనుగోలు: ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు

**–పట్టణ పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి: మున్సిపాలిటీలో కొత్త ట్రాక్టర్లు, వాటర్ ట్యాంకర్ ప్రారంభం...**

**వేములవాడ మార్చి 16 ( మన వార్త ప్రతినిధి )**వేములవాడ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో నూతనంగా కొనుగోలు చేసిన రెండు ట్రాక్టర్లు మరియు వాటర్ ట్యాంకర్ ట్రాలీని సోమవారం మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మున్సిపల్ కమిషనర్ మరియు పాలకవర్గ సమక్షంలో ప్రారంభించారు. సుమారు 21.50 లక్షల వ్యయంతో వీటిని కొనుగోలు చేసినట్లు చైర్మన్ ఈ సందర్భంగా తెలిపారు. పట్టణంలో మున్సిపాలిటీకి ఇప్పటివరకు 6 ట్రాక్టర్లు ఉండగా, చెత్త సేకరణకు మరిన్ని వాహనాలు అవసరమని గుర్తించి వీటిని సమకూర్చుకున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది మరియు కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.



## బాలనగర్‌లో జాతీయ ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం

**–పశువులకు టీకాలు వేయించడం పాడి రైతుల బాధ్యత: మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు...**

**వేములవాడ మార్చి 16 (మన వార్త )**వేములవాడ మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డు బాలానగర్ లో సోమవారం జాతీయ ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి రైతులందరూ తమ పశువులకు తప్పనిసరిగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని సూచించారు. పశువుల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండటం వల్ల పాడి పరిశ్రమ లాభసాటిగా ఉంటుందని, ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి డి. అభిలాష్, పశువైద్య సిబ్బంది శంకర్, రాజేందర్, గోపాలమిత్ర సూపర్‌వైజర్ రాంరెడ్డి మరియు స్థానిక పాడి రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పక్కాగా అమలు చేయాలి

**–లక్ష్యం ప్రకారం ముందుకు వెళ్లాలి...**
**–జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్...**
**–ప్రజా పాలన ప్రగతి ప్రణాళికపై సమీక్ష...**

**రాజన్న సిరిసిల్ల, మార్చి – 16 (మన వార్త )**రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 6వ తేదీ నుంచి జూన్ 12 వ తేదీ వరకు 99 రోజుల పాటు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని పక్కాగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పై సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సంబంధిత శాఖల జిల్లా అధికారులు, మండల అధికారులతో కలెక్టర్ సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, లిప్రజా పాలన ప్రగతి ప్రణాళికలిలో భాగంగా జిల్లా అధికారి తమకు ప్రభుత్వం నుంచి వచ్చిన ఆదేశాలకు అనుగుణంగా పథకాలు అమలు చేయాలని, లక్ష్యం ప్రకారం ముందుకు వెళ్లాలని ఆదేశించారు. మహిళా సంఘాల భవనాలు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగంగా పూర్తి చేయాలని, ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని సూచించారు. ఈ మేరకు ఆయా శాఖల అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించాలని ఆదేశించారు. తమ పరిధిలోని అన్ని అంశాలపై యాక్షన్ ప్లాన్ అమలు చేసి విజయవంతం చేయాలని కలెక్టర్ పిలుపు నిచ్చారు. సమావేశంలో ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, హౌసింగ్ పీడీ వెంకట మాధవ రావు తదితరులు పాల్గొన్నారు.



## పెన్షన్లు ఇచ్చే వరకు కాంగ్రెస్ వెంట పడుతూనే ఉంటాం

**–బిఆర్ఎస్ నేత శీలం కృష్ణారెడ్డి...**

**మధిర, మార్చి16( మన వార్త ):**ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే పెన్షన్లను పెంచాలని లేకుంటే వెంట పడుతూనే ఉంటామని బిఆర్ఎస్ నేత శీలం కృష్ణారెడ్డి అన్నారు. సోమవారం పింఛను మొత్తం పెంచాలని కోరుతూ మధిర మండలంలోని జాలిమూడి గ్రామపంచాయతీ కార్యదర్శి కి వృద్ధులు, వితంతువులు, వికలాంగులతో కలిసి నిరసన తెలిపి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ, వికలాంగుల పెన్షన్ను రూ. 6 వేలకు, ఆసరా పెన్షన్ను రూ. 4 వేలకు పెంచుతామని హామీ ఇచ్చి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. రెండేళ్లు గడిచిపోయిన ఇచ్చిన మాట నిలబెట్టుకోలేదని మండిపడ్డారు. పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులైన వారందరికీ వెంటనే పెన్షన్ ఇవ్వాలన్నారు. ప్రతిరోజూ నిత్యావసరాల ధరలు పెరుగుతున్నా పెన్షన్ను మాత్రం పెంచడం లేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో యరమల సైదిరెడ్డి, జీడిమెట్ల నాగరాజు, వంగల బసవయ్య, జీడిమెట్ల కొండయ్య, బుస్కా కృష్ణవేణి, జీడిమెట్ల లక్ష్మి, జీడిమెట్ల అచ్చమ్మ, అయిలూరి రాములమ్మ, జీడిమెట్ల సత్యవతి తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణికి 142 దరఖాస్తుల రాక

**–అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్...**

**రాజన్న సిరిసిల్ల, మార్చి 16 (మన వార్త)**జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం ప్రజావాణి నిర్వహించగా, 142 దరఖాస్తులు వచ్చాయి. కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి, హౌవాటిని పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. రెవెన్యూ శాఖకు 56, హౌడీఆర్డీఓకు 20, జిల్లా పంచాయతీ కార్యాలయం 14, గృహ నిర్మాణ శాఖకు 13, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ 7, నీటి పారుదల శాఖ, మున్సిపల్ కమిషనర్ కు మూడు చొప్పున, జిల్లా పౌర సరఫరాల శాఖ, జిల్లా విద్యాధికారి, ఉపాధి కల్పన అధికారి, జిల్లా వైద్యాధికారి, మైనింగ్ శాఖ అధికారి, ఎక్సైజ్ అధికారి, సెస్ ఎండీకి రెండు చొప్పున, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, ముఖ్య ప్రణాళిక అధికారి, జిల్లా వ్యవసాయ శాఖ, అటవీ శాఖ, మైనార్టీ సంక్షేమ శాఖ, జిల్లా సంక్షేమ శాఖ, వేములవాడ శ్రీ రాజ రాజేశ్వర ఆలయం, ఈఈ ఆర్ అండ్ బీ, లీడ్ బ్యాంక్ మేనేజర్, మున్సిపల్ కమిషనర్ వేములవాడ, సబ్ రిజిస్టర్ ఆఫ్ సిరిసిల్ల, ఎస్పీ కార్యాలయం కు ఒకటి చొప్పున వచ్చాయి. వాటిని సంబంధిత కార్యాలయాలకు పంపించారు. ప్రజావాణిలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, హౌసింగ్ పీడీ వెంకట మాధవ రావు ఆయా శాఖల తదితరులు పాల్గొన్నారు.



## మండల రెడ్డి సంఘ అధ్యక్ష పదవికి నామినేషన్ దాఖలు చేసిన అభ్యర్థులు

**ఎల్లారెడ్డి పేట మార్చి 16 :( మన వార్తా ప్రతినిధి)**ఎల్లారెడ్డిపేట మండల రెడ్డి సంఘం అధ్యక్ష పదవికి పదిర గ్రామానికి చెందిన కుంభాల సుధాకర్ రెడ్డి, ఎల్లారెడ్డిపేట వంగ శ్రీకాంత్ రెడ్డి, రాచర్ల గొల్లపల్లి గోగురి చిన్న శ్రీనివాస్ రెడ్డి, బండలింగంపల్లి జంగా పద్మారెడ్డి, సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం మండల మాజీ అధ్యక్షులు గన్న మల్లారెడ్డి, శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ కమిటీ చైర్మన్ గుండం సుధాకర్ రెడ్డి, వంగ గిరిధర్ రెడ్డి, రాగుల ఎల్లారెడ్డి, చల్ల సత్యం రెడ్డి, వంగ శ్రీకాంత్ రెడ్డి, మరియు ఎల్లారెడ్డిపేట మండల రెడ్డి సంఘం, నామినేషన్ దాఖలు చేసిన సందర్భంగా రెడ్డి సంఘ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ప్రజల మన్ననలు పొందిన వారే నిజమైన నాయకులు

**–ప్రజా ప్రతినిధులు అనునిత్యం ప్రజలతో మమేకమై ప్రజా సమస్యల పరిష్కరించాలి...**
**–సామినేని సన్మాన కార్యక్రమంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ దీప్తి....**

**మధిర, మార్చి16( మన వార్త):**జనం మన్ననలు పొందగలిగిన వారే నిజమైన నాయకులు అని, ప్రజా ప్రతినిధులు అనునిత్యం ప్రజలతో మమేకమై ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ చీపురుపల్లి దీప్తి అన్నారు. సోమవారం తెలంగాణ గ్రామీణ బ్యాంకు బంజారా కాలనీ శాఖ డిపాజిట్ల సేకరణలో భాగంగా ఇల్లందులపాడు వెళ్లిన బ్యాంక్ మేనేజర్ దీప్తి ఇటీవల మధిర మున్సిపాలిటీకి చైర్మన్గా నియమితులైన సామినేని సుజాత రామనాధాన్ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చైర్మన్ సుజాతని శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. లాగే సామినేని సుజాత గెలుపులో కీలక భూమిక పోషించిన కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి సూర్యదేవర కోటేశ్వరావు అని శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మేనేజర్ దీప్తి మాట్లాడుతూ, మధిర మున్సిపాలిటీకి మెరుగైన సేవలు అందించాలని చైర్మన్ సామినేని సుజాతని కోరారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత బ్యాంకు మేనేజర్, బాబురావు తదితరులు పాల్గొన్నారు.



## ఆయిల్ ఫామ్ పంటను పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి దేవ్ కుమార్...

**చేగుంట మార్చి 16 ( మన వార్త ప్రతినిధి)** చేగుంట మండలంలోని పెద్దశివునూర్ గ్రామంలో గల ఆయిల్ పామ్ పంటను జిల్లా వ్యవసాయ అధికారి దేవ్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధిక సంఖ్యలో రైతులు ఆయిల్ పామ్ పంట వైపు మొగ్గు చూపాలని తెలిపారు. ఎందుకంటే ఈ పంటను ఒకసారి నాటినట్లయితే నాలుగవ సంవత్సరం నుండి దిగుబడి వరుసగా దాదాపు 25 సంవత్సరాల వరకు వస్తుందని తెలిపారు. ఈ పంట సాగు చేసుకోవడం ద్వారా కోతుల బెడద, అడవి పందుల బెడద, అకాల వర్షాలు మరియు ఎటువంటి వాతావరణ పరిస్థితులైన తట్టుకుంది. ఈ పంట సాగు చేసుకోవడానికి ప్రభుత్వం 90% రాయితీ ఇస్తుంది మరియు మొదటి నాలుగు సంవత్సరాలు 4వేల చొప్పున అంతర పంటలు సాగు చేసుకోవడానికి పెట్టుబడి కూడా ప్రోత్సాహకంగా ఇస్తుందని తెలిపారు. కావున రైతు సోదరులందరూ ఆయిల్ పామ్ పంటను సాగు చేయడానికి ముందుకు రావాల్సిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి హరిప్రసాద్ గారు, పెద్దశివనూర్ గ్రామ సర్పంచ్ ఎర్ర సిద్ధిరాములు, వ్యవసాయ విస్తరణ అధికారి భువనేశ్వరి మరియు రైతు సోదరులు పాల్గొనడం జరిగింది.



## బొప్పాపూర్ లో రెండు ఇందిరమ్మ ఇడ్ల గృహప్రవేశాలు

**ఎల్లారెడ్డి పేట మార్చి 16 : (మన వార్తా ప్రతినిధి)**ఎల్లారెడ్డిపేట మండలం బొప్పాపూర్ గ్రామానికి చెందిన గుగ్రం దీపికా శ్రీకాంత్, ల్యాగల నీరజా వినోద్ లు సోమవారం ఇందిరమ్మ ఇళ్ళ గృహప్రవేశాలకు ముఖ్య అతిధిగా పాల్గొన్న ఏఎంసి చైర్మన్ షేక్ సాబేరా బేగం స్థానిక సర్పంచ్ ఇల్లందుల గీతాంజలి తో కలిసి రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు, ఈ సందర్భంగా ఏఎంసి చెర్మెన్ షేక్ సాబేరా బేగం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవెంత్ రెడ్డి కాంగ్రెస్ సర్కార్ ఇళ్ళు లేని నిరుపేదలను గుర్తించి ఇందిరమ్మ ఇళ్ళు రెండవ విడుత మంజూరు ఇప్పించి కట్టిస్తామన్నారు, సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షులు నరసయ్య మాట్లాడుతూ బొఫ్పాపూర్ గ్రామంలో మొదటి విడుత మంజూరు అయిన ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలను లబ్ధిదారులు త్వరితగతిన పూర్తి చేయాలని గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు శ్రద్ధ తీసుకోవాలని ఆయన సూచించారు, గ్రామాభివృద్ది కి నిదులు ఇప్పించడానికి కృషి చేస్తానన్నారు, ఈ కార్యక్రమం లో ఎంపిడివో సత్తయ్య పంచాయతీ కార్యదర్శి సంతోష్ గ్రామ శాఖ అధ్యక్షులు పద్మా రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఇల్లందుల శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యాక్షులు గౌస్ , ఏఎంసి వైస్ చైర్మన్ గుండాడి రాంరెడ్డి, డైరెక్టర్ లు కిష్టారెడ్డి మెండె శ్రీనివాస్ యాదవ్ నాయకులు ముష్కం దత్తాద్రి గౌడ్ , కొండపూర్ శ్రీనివాస్ రెడ్డి, బండారి బాల్ రెడ్డి మాజీ ఏఎంసి డైరెక్టర్ ల్యాగల సతీష్ రెడ్డి మిట్టపల్లి లక్ష్మన్ తదితరులు పాల్గోన్నారు, గృహప్రవేశం సందర్భంగా పాల్గొన్న అందరికి లబ్ధిదారులు స్వీట్లు తినిపించారు,



## ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలి

**మన వార్త ప్రతినిధి గంభీరావుపేట మార్చి 16** గంభీరావుపేట మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ గంభీరావుపేట మండల అధ్యక్షుడు కోడె రమేష్ ఆధ్వర్యంలో నేడు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మరియు జిల్లా అధ్యక్షులు ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో వైఫల్యం చెందిందని ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని నేడు గంభీరావుపేట తహసిల్దార్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేసి ఎమ్మార్వో గారికి ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు కోడె రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన హామీలన్నీ అమలు చేయడంలో వైఫల్యం చెంది ప్రజలను మభ్యపెడుతూ కాలయాపన చేస్తుందని ఇచ్చిన అమలు చేయకపోతే రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మలేష్ యాదవ్ కార్యదర్శులు దుర్గేష్ యాదవ్ రాజు శక్తి కేంద్రం ఇన్చార్జిలు బూత్ అధ్యక్షులు సీనియర్ నాయకులు డాక్టర్ సత్యనారాయణ సర్వోత్తమ్ ఆంజనేయులు దేవయ్య కృష్ణ కాంతి యాదవ్ శ్రీనివాస్ అంజన్న దేవేందర్ యాదవ్ దేవరాజు రవీందర్ నాయక్ నర్సింలు ఎల్లంరాజు తిరుపతి ప్రశాంత్ రావు మల్లేష్ గౌడ్ శివచంద్రం యాదవ్ తిరుపతి నవీన్ నాయకులు పాల్గొన్నారు




## రాణి లక్ష్మీ బాయి ఆత్మరక్షణ శిక్షణ- సెల్ఫ్ డిఫెన్స్ లో భాగంగా కరాటే శిక్షణ

**మన వార్త ప్రతినిధి గంభీరావుపేట మార్చి 16** గంభీరావుపేట మండల కేంద్రంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాణీ లక్ష్మీబాయి ఆత్మరక్షణ సెల్ఫీ డిఫెన్స్ లో భాగంగా కలెక్టర్ శిక్షణ కేవో జపాన్ షౌట్ టోకెన్ కరాటే అసోసియేషన్ ఇండియా ముద్రకోలా ఆంజనేయులు కరాటే మాస్టర్ ఆధ్వర్యంలో కొత్తపల్లి ముత్యాల మల్లారెడ్డిపేట లింగన్నపేట ప్రభుత్వ పాఠశాల లో బాలికలకు కార్యదర్శిగా ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ముద్రకూల ఆంజనేయులు కార్యట మాస్టర్ మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో బాలికల పైన జరుగుతున్నటువంటి అగత్యాచారాలు దాడులు అనేక రకాలుగా ఒత్తిడిలో జరుగుతున్నాయి వయసుతో సంబంధం లేకుండా జరుగుతున్నటువంటి దాడులను బాలికలు ఏ విధంగా ఎదుర్కోవడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రాణీ లక్ష్మీబాయి ఆత్మల ప్రశిక్షణ అనే పథకాన్ని తీసుకొచ్చినందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ బాలికలకు అన్ని రకాల వామఫ్ పంచ్ బాక్స్ కిడ్స్ స్పెల్లింగ్ కాటన్ నేర్పించడం జరిగింది కొత్తపెల్లి ముచ్చర్ల మల్లారెడ్డిపేట లింగన్నపేట ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయు లకు నమస్కారాలు తెలియజేస్తూ జరిగిన ఈ కార్యక్రమం లో కొత్తపెల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రిన్సిపల్ ఏ రవీందర్ పి నారాయణ సిహెచ్ సుధాకర్ జమున విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు





# గజ్వేల్ జిల్లా ఆసుపత్రిలో అరుదైన శస్త్రచికిత్స

**–ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అన్నపూర్ణ...**



**గజ్వేల్, మార్చి 16 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి వైద్యులు మరోసారి తమ నైపుణ్యాన్ని చాటుకున్నారు. ఆర్థిక స్తోమత లేక ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయించలేని నిరుపేద రోగులకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందిస్తూ ఆదర్శంగా నిలిచారు. గజ్వేల్ పట్టణానికి చెందిన జ్యోతి (32) భర్త హనుమంతు అనే మహిళ గత కొంతకాలంగా కుడి భుజంపై పెద్ద కణితి (ట్యూమర్) సమస్యతో బాధపడుతున్నారు. ఆర్థికంగా వెనుకబడిన ఆమె, ప్రైవేట్ ఆసుపత్రిలో శస్త్రచికిత్స చేయించుకునే స్తోమత లేక గజ్వేల్ జిల్లా ఆసుపత్రిని ఆశ్రయించారు. రోగి పరిస్థితిని గమనించిన వైద్యులు వెంటనే అవసరమైన పరీక్షలు నిర్వహించి, శస్త్రచికిత్స చేయాలని నిర్ణయించారు. ఒక బృందంగా ఏర్పడిన వైద్యులు సుమారు 750 గ్రాముల బరువున్న భారీ ట్యూమర్‌ను (నియోప్లాజమ్) విజయవంతంగా తొలగించారు. ప్రస్తుతం బాధితురాలు కోలుకుంటున్నారని, ఆమె ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యులు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అన్నపూర్ణ మాట్లాడుతూ, "పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడమే మా లక్ష్యం. శరీరంలోని కణాలు అసాధారణంగా పెరగడం వల్ల డీఎన్ఏ మార్పులు, రేడియేషన్ లేదా జన్యుపరమైన కారణాలతో ఇటువంటి ట్యూమర్లు ఏర్పడతాయి. శరీరంలో ఎక్కడైనా అసాధారణ గడ్డలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించి బయాప్సీ వంటి పరీక్షలు చేయించుకోవాలి" అని సూచించారు. ఈ క్లిష్టమైన శస్త్రచికిత్సను విజయవంతం చేసిన జనరల్ సర్జన్ డా. ప్రేమ్ కిషోర్, అనస్థీషియా నిపుణులు డా. మహిపాల్, డా. ఇస్రత్, ఓటీ టెక్నీషియన్లు సునీల్, రాజ్‌కుమార్, స్టాఫ్ నర్సులు రాజు, పవని, ఆస్మాను సూపరింటెండెంట్ ప్రత్యేకంగా అభినందించారు. తమకు మెరుగైన వైద్యం అందించిన వైద్య బృందానికి రోగి బంధువులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఉపాధి హామీని నిర్వీర్యం చేస్తున్న కేంద్ర సర్కార్

**–పూజ్య మహాత్మా గాంధీ పేరును తొలగించడం సిగ్గుచేటు...**
**–సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఆంక్షా రెడ్డి**



**గజ్వేల్ మార్చ్ 16 మన వార్త ప్రతినిధి** గ్రామీణ ప్రాంత కూలీలు, నిరుపేద రైతుల కడుపు నింపుతున్న ఉపాధి హామీ పథకాన్ని కేంద్రశీ లోని బిజెపి ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తూశీకుంట అంక్షారెడ్డి విమర్శించారు. వర్గల్, తునికి ఖల్సా, తునికి మక్త, మీనాజీపేట్, శాకారం, అంబర్ పేట గ్రామాల్లో సోమవారం ఉపాధి హామీ కూలీలతో విధానసభలు ఏర్పాటు చేసి ఆమె మాట్లాడారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని పేరు మార్చాలనే దుర్బుద్ధితో... విబిజి రాంజీ పేరుతో కేంద్ర నిధుల్లో కోత విధించి కేంద్ర ప్రభుత్వం 60 శాతం, రాష్ట్ర సర్కార్ 40 శాతం నిధులు సమకూర్చాలని పేర్కొంటున్నట్లు ఎద్దేవా చేశారు. వ్యవసాయ కూలీలు, కార్మికుల హక్కులు, వ్యవసాయ అనుబంధ పనులు తొలగించి జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని పూర్తిగా రద్దు చేయాలని కుట్ర చేస్తున్నట్లు ఆరోపించారు. అయితే నిరుపేద రైతులు, వ్యవసా కూలీలు, గిరిజనులు, కార్మికుల ఉపాధి కరువైన సందర్భంలో అప్పటి యూపీఏ ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని చేపట్టి కడుపునిండా భోజనం పెట్టినట్లు గుర్తు చేశారు. ఈ కార్యక్రమాన్ని రద్దు చేయాలనే లక్ష్యంతో ఉన్న కేంద్ర ప్రభుత్వ చర్యలను వ్యతిరేకిస్తూ ఉపాధి హామీ కూలీలతో విధాన సభలు, సమావేశాలు నిర్వహించి ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ ప్రచార కమిటీ చైర్మన్ నిమ్మ రంగారెడ్డి, మాజీ ఎంపీపీ మోహన్, మండల కాంగ్రెస్ సర్పంచుల ఫోరం అధ్యక్షులు వెంకటేష్, సర్పంచులు, ఉప సర్పంచ్లు విజయలక్ష్మి యాదగిరి, కొండగల్ల గణేష్, కుమార్ యాదవ్, కుమార్, గోరెమియా, టేకులపల్లి గోవర్ధన్ రెడ్డి, గంగుమల్ల లక్ష్మి, సహదేవ్ గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, మండల శాఖ అధ్యక్షులు పంజాల సాయి గౌడ్, నేతలు గంగుమల్ల కొండల్ రెడ్డి, నీల శ్రీనివాస్, పాషా భాయ్, యాదగిరి, పొన్నాల నర్సారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ప్ర వైద్య సిబ్బంది సమయపాలన పాటించని వారిపై చర్యలు తప్పవు....



**–జిల్లా వైద్యాధికారి శ్రీరామ్....**

**చిన్న శంకరంపేట మార్చి 16 ( మన వార్త ప్రతినిధి)** చిన్నశంకరంపేట మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం డిఎంహెచ్ఓ శ్రీరామ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయంలోని అటెండెన్స్ రిజిస్టర్, ల్యాబ్ రికార్డులను, తనిఖీ చేశారు. ఓపికేంద్రం, మందుల స్టోర్ గదిని, పరిశీలించారు. ఈనెల 28 వ తేదీ నుండి చిన్న శంకరంపేట ఆరోగ్య కేంద్రానికి స్పెషలిస్ట్ వైద్యులు ఆర్తో పెడ్రియ్యాట్రిషియన్, చిన్న పిల్లల డాక్టర్,కంటి వైద్య నిపుణులు డాక్టర్ సాధారణ వ్యాధుల నిపుణుడు మహిళా వైద్య నిపుణులు, కాన్సర్, బీపీ, షుగర్, వైద్యనిపుణులను పంపడం జరుగుతుందని జిల్లావైద్యాధికారి శ్రీరామ్ తెలిపారు. కాబట్టి అన్ని గ్రామాలలోని వ్యాధులు ఉన్నవారిని సర్వే ద్వారా గుర్తించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాని కి తీసుకొని వచ్చి చికిత్స అందించాలని ఆదేశించారు.ఇట్టి క్యాంపు నిర్వహణ కోసం యాక్షన్ ప్లాన్ ప్రకారం ఎలా క్యాంపు నిర్వహించడం తయారు చేసుకోవాలని డాక్టర్ సాయి సింధుకు సూచించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ హారిక, సిహెచ్ఓ యాదగిరి రావు, నిర్మల, బుజ్జి సూపర్వైజరులు, వనిత, అనిత, ల్యాబ్ టెక్నీషియన్ నర్సింలు, తదితరులు పాల్గొన్నారు..

# ఆర్థిక సహాయం...



**వెంకటాపురం మార్చి 16 మనవార్త** మండలంలోని వీరభద్రవరం గ్రామంలో ఇటీవలే బిడ్డకు జన్మనిచ్చిన మునిగేల భవాని ని పరామర్శించి ఆరోగ్య ఖర్చుల నిమత్తం 2000 రూపాయలు అందజేసి మానవత్వం చాటుకున్న జాతీయ బీసీ సంక్షేమ సంగం ములుగు జిల్లా ఉపాధ్యక్షులు మంచర్ల నాగేశ్వరావు, ములుగు జిల్లా కార్యదర్శి బట్ట నాగేందర్,వీరభద్రవరం గ్రామపంచాయతి సర్పంచ్ సోలం హోంపతి.నీరుపేద కుటుంబాలకు ప్రతిఒక్కరు ఆర్థికపరంగా అండగా నిలవాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు యూత్ సభ్యులు బట్ట శ్రీనివాస్,దర్రాజు కృష్ణమూర్తి, మంచర్ల నాగరాజు, మునిగేల హారిక్షేత్రం,బట్ట పురుషోత్తం,గుమ్మేళ్ళ సాంబశివరావు, పొనగంటి కృష్ణారావు,పోడెం సురేష్ గ్రామస్తులు పాల్గొని అభినందించారు.

# యన్నంశెట్టి రాములమ్మ ధన్యజీవి



**మధిర,మార్చి16( మన వార్త):**తన పిల్లలను సమాజంపట్ల బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దిన యన్నంశెట్టి రాములమ్మ ధన్యజీవి అని మధిర మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత రామనాథం అన్నారు.మధిర మున్సిపల్ కౌన్సిలర్ యన్నం శెట్టి అప్పారావు మాతృమూర్తి రాములమ్మ సంస్మరణ సభ సోమవారం వారి స్వగృహం మధిర పట్టణంలో జరిగింది.ఈ సభకు హాజరైన చైర్మన్ సుజాత రామనాథం తొలుత రాములమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు,కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ దారా నాగార్జున, యన్నం శెట్టి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ లపై బిజెపి అర్ధనగ్న ప్రదర్శన స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు



**ఎల్లారెడ్డిపేట మార్చి16: (మన వార్తా ప్రతినిధి)**కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఆరు గ్యారెంటీలను అమలు చేస్తానని ఇప్పటివరకు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చకపోవడంతో ఇవాళ ఎల్లారెడ్డిపేట మండల బిజెపి అధ్యక్షులు రేపాక రామచంద్రారెడ్డి, ఆధ్వర్యంలో అర్ధనగ్న ప్రదర్శన, ధర్నా చేపట్టి రాస్తారోకగా తరలి స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై రాహుల్ రెడ్డి,కి కంప్లైంట్ ఫిర్యాదును అందజేశారు. స్థానిక పాత బస్టాండ్ లో నిరసన వ్యక్తం చేసి ప్రభుత్వంపై వ్యతిరేక నినాదాలను చేశారు. సిఐ, ఓదెల వెంకటేష్ ,ఎస్సై రాహుల్ రెడ్డి, తమ సిబ్బందితో అక్కడికి చేరుకొని వారిని ధర్నా కార్యక్రమాన్ని విరమింప చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు రేపాక రామచంద్రారెడ్డి, మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి, చేసిన వాగ్దానాలు ఇప్పటివరకు నెరవేర్చలేదని ఆరోపించారు. రైతు బంధు, సన్న వడ్లకు బోనస్, మహిళలకు రూ. 2500, వృద్ధాప్య పెన్షన్ల పెంపు వంటి పథకాలు అమలు కాలేదని దుయ్యబట్టారు. వెంటనే ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే ప్రజలతో కలిసి ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సిరికొండ మండల ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలి బీజేపీ వినతి



**నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలం (మన వార్త ) మార్చ్ 16**సిరికొండ మండలంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని బీజేపీ నాయకులు మండల రెవెన్యూ అధికారిని కోరారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఇప్పటికీ అమలు కాలేదని వారు విమర్శించారు. రైతులకు రైతు భరోసా, యువతకు జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి, ఆసరా పెన్షన్లు సమయానికి అందడం లేదని తెలిపారు. మండలంలో అర్హులైన వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు పెన్షన్లు మంజూరు చేయాలని కోరారు. పేదలకు గృహ నిర్మాణ పథకం అమలు వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. భూభారతి సదస్సుల్లో ఇచ్చిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని కోరారు. మండలంలో పారిశుద్ధ్యం, మౌలిక సదుపాయాలు, వీధి దీపాల సమస్యలపై అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు.సమస్యలను మీద మండల తహసీలదార్ కి మెమోరాండం ఇవ్వడం జరిగింది ఇందులో జిల్లా ఉపాధ్యక్షులు నక్క రాజేశ్వర్ మండల అధ్యక్షుడు గుర్రపు సంజీవ్ రెడ్డి మండల అధికార ప్రతినిధి రంజిత్ రెడ్డి మండల కార్యదర్శి జింక రాజేందర్ ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు బందేల ధర్మపురి మారుతి అజయ్ నవీన్, రాజు తుంపల్లి ,బిజెపి కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

# కొల్లూరు ఫేజ్ 2 డబుల్ బెడ్‌రూమ్ హౌసింగ్‌లో ఘనంగా ఇఫ్తార్ విందు...



**కొల్లూరు, మర్చి 16(మనవార్త )**రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని కొల్లూరు ఫేజ్ 2 డబుల్ బెడ్‌రూమ్ హౌసింగ్‌లోని బ్లాక్ 68లో రోజా పాటిస్తున్న వారి కోసం ఘనంగా ఇఫ్తార్ విందు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ నివాసులు మరియు రోజా పాటిస్తున్న వారు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఇఫ్తార్ సమయానికి అందరూ కలిసి రోజా విరమించి, పరస్పరం సోదరభావం మరియు ప్రేమతో సమయాన్ని గడిపారు.ఈ కార్యక్రమంలో ఖర్జూరాలు, పండ్లు, జ్యూస్ మరియు వివిధ రకాల వంటకాలు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా పాల్గొన్న వారు రంజాన్ పవిత్ర నెల యొక్క ప్రాముఖ్యత గురించి మాట్లాడుతూ సమాజంలో ఐక్యత, శాంతి మరియు సోదరభావాన్ని పెంపొందించాల్సిన అవసరాన్ని తెలిపారు. ఇఫ్తార్ విందులో పిల్లలు మరియు పెద్దలు కూడా ఆనందంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ 68 అధ్యక్షుడు కోటేష్, ఉపాధ్యక్షుడు అక్రం, జనరల్ సెక్యూరిటీ గోపీ కృష్ణ, జనార్ధన్ రెడ్డి మరియు యువత సభ్యులు, ముస్లిం సోదరులు తదితరులు కూడా పాల్గొన్నారు.

# స్కూల్ పిల్లలకు త్రాగునీటి సమస్యకు సర్పంచ్ పరిష్కారం- బోర్ మోటార్ ఏర్పాటు



**నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలం (మన వార్త) మార్చ్ 16** జంగిలోడి తండా గ్రామ పంచాయతీ పరిధిలోని రామచంద్రపల్లె తండా ప్రైమరీ స్కూల్‌లో విద్యార్థులు ఎదుర్కొంటున్న త్రాగునీటి సమస్యకు సర్పంచ్ భూక్య గంగాధర్ పరిష్కారం చూపించారు పది రోజుల క్రితం సర్పంచ్ భూక్య గంగాధర్ రామచంద్రపల్లె తండా ప్రైమరీ స్కూల్‌ను సందర్శించిన సమయంలో అక్కడి ఉపాధ్యాయులు స్కూల్‌లో పిల్లలకు త్రాగడానికి నీటి సౌకర్యం లేకపోవడం తన దృష్టికి తీసుకువచ్చారు. రెండు సంవత్సరాల క్రితం బోరు మోటార్ చెడిపోయిన కారణంగా విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు తెలిపారు.దీనిపై స్పందించిన సర్పంచ్ భూక్య గంగాధర్, తాను బోరు మోటార్ ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం ఈరోజు స్కూల్‌కు కొత్త బోరు మోటార్ ఏర్పాటు చేసి పిల్లలకు త్రాగునీటి సౌకర్యం కల్పించారు.సర్పంచ్ చేసిన ఈ సేవపై గ్రామస్తులు, ఉపాధ్యాయులు ఆనందం వ్యక్తం చేశారు. స్కూల్ పిల్లల కోసం ముందుకొచ్చిన సర్పంచ్‌ను వారు అభినందించారు. ఇట్టి కార్యక్రమంలో సర్పంచ్ భూక్యా గంగాధర్,ఉప సర్పంచ్ మలావత్ కౌసల్య, నిజామాబాద్ జిల్లా డీసీసీ ప్రధాన కార్యదర్శి గొల్ల ఎర్రన్న, తాండ వీడిసి సభ్యులు పాల్గొనడం జరిగింది

# గ్యాస్ కొరత లేకుండా చూడాలి...



**–సిపిఐ మండల కార్యదర్శి మాదారపు రత్నాకర్...**

**ఇల్లంతకుంట, మర్చి 16(మనవార్త )**ఇల్లంతకుంట సిపిఐ ఆధ్వర్యంలో మండల ఎమ్మార్వో కి మండలంలో గ్యాస్ కొరత లేకుండా చూడాలని సిపిఐ మండల కార్యదర్శి మాదారపు రత్నాకర్ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో నెలకొన్న వంట గ్యాస్ సంక్షోభం నుండి దేశ ప్రజలను రక్షించాలని ప్రజలకు గ్యాస్ కొరత లేకుండా చూడాలని కోరారు. అదేవిదంగా దేశంలో 90% వంట గ్యాస్ ఇరాను కువైట్ మస్కట్టు సౌదీ దుబాయ్ లాంటి దేశాల నుండి దిగుమతి అవుతుందని ఇరాన్ పై అమెరికా ఇజ్రాయిల్ చేస్తున్న దాడుల్లో పరిస్థితులన్నీ అల్లకల్లోలంగా మారడం ద్వారా దేశంలో తీవ్రమైన గ్యాస్ కొరత ఏర్పడ్డది అన్నారు మన పక్క దేశాల్లో యుద్ధం ద్వారా ఇక్కడ గ్యాస్ డీజీలు పెట్రోల్ లాంటి వస్తువుల కొరత ఏర్పడుతుందని కనీసం ముందుచూపు లేకపోవడం విచారించదగ్గ విషయం దేశంలో కిలో మీటర్ల మేర ఖాళీ కుండలతో ప్రజలు క్యూ లైన్ లో నిలిచి ఉంటే ప్రభుత్వ పెద్దలు మాత్రం గ్యాస్ కొరతే లేదని ఇదంతా ప్రతిపక్షాల కుట్ర అని తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆయన విమర్శించారు. పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని అమెరికా, ఇజ్రాయిల్ దేశాలు ఇరాన్ పై అకారణంగా చేస్తున్నటువంటి దాడులను తక్షణమే స్వస్తి పలకాలని సిపిఐ డిమాండ్ చేస్తుందన్నారు. ఈ యుద్ధం కారణం గా మనదేశంలో తీవ్ర ఆర్థిక సంక్షోభం నెలకొనే ప్రమాదం ఉందని ప్రభుత్వ పెద్దలు ఏ మాత్రం ముందుచూపు లేకపోవడం, ఆన్లైన్లో బుక్ చేసుకున్న ప్రతి దేశ పౌరుడికి సిలిండర్ తక్షణమే ఈయకపోతే సిపిఐ పోరాటాలను ఉధృతం చేస్తుందని డిమాండ్ చేశారు.

# వెల్లు విరిసిన మతసామరస్యం



**మధిర మార్చి16( మన వార్త):**తొండల గోపవరం గ్రామపంచాయతీ పరిధిలో తోర్లపాడు గ్రామం నందు రంజాన్ మాసం సందర్భంగా ఉపవాసం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మతాలకతీతంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు నరెడ్ల వెంకటరెడ్డి, చేబ్రోలు కృష్ణ,వాసిరెడ్డి రవికుమార్,నల్లమల బాబురావు, వాసిరెడ్డి వెంకటరావు,సత్య, సూర్యదేవర వెంకటేశ్వరరావు, ఉప సర్పంచ్ సుంకర రామారావు, మండల యువజన ఉపాధ్యక్షులు సాలిక సురేష్, బోల్లెద్దు రాజేంద్ర, రావిరాల సత్యనారాయణ,వార్డు మెంబర్లు కాశీబోయిన శేషు కుమార్,బొబ్బిళ్ళ వీర వెంకయ్య,మేడేపల్లి భవాని, శివకృష్ణ,షేక్ బికార్ సాహెబ్, వేల్పుల సత్యనారాయణ, వేల్పుల సాంబయ్య,కాశి, బోయిన నరసింహారావు, మాధవరావు,యువజన కాంగ్రెస్ నాయకులు వేల్పుల ప్రవీణ్, వేల్పుల పింగళి, బసివిరెడ్డి,మాజీ సర్పంచ్ తమ్మ వెంకటరెడ్డి,మరో మాజీ సర్పంచ్ లింగ పోగు సీతా కుమారి,బాలస్వామి, మల్లారెడ్డి కుడుముల రామిరెడ్డి కోటేరు పంచమారెడ్డి పింగళి రామిరెడ్డి శ్రీనివాసరెడ్డి పింగళి కృష్ణారెడ్డి సురేష్ పగడాల సురేష్ బూతుకూరు సత్యనారాయణరెడ్డి మామిళ్ళ నరేష్ పెసరమల్లీ వెంకటేష్ చేబ్రోలు సాంబయ్య తలుపుల బిక్షం మాధవరావు హనుమంతరావు కాశిబోయిన రామకృష్ణ మేడేపల్లి అనిల్ కాశీబోయిన ఆకాష్ సూర్యా దినేష్ పెల్లి కుమార్ మరియు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## ఎల్లారెడ్డిపేట పట్టణ కేంద్రంలోని ఇటీవల గుండెపోటుతో మరణించిన మేనకోర్ కిషన్ కుటుంబాన్ని ఓదార్చిన చేయూత మిత్ర ఫౌండేషన్ అధ్యక్షులు కుంభాల సుధాకర్ రెడ్డి



**ఎల్లారెడ్డిపేట మార్చి 16: (మనవార్త ప్రతినిధి)**ఎల్లారెడ్డి పేట డబుల్ బెడ్ రూమ్ లోని నివసిస్తున్న మేనకోరు కిషన్, గత కొంతకాలం నుండి హైదరాబాదులోని నివాసం ఉంటూ జీవన ఉపాధి కోసం వాచ్మెన్ డ్యూటీ చేస్తూ ఉండేవాడు గుండె పోటు రావడంతో మేనకోర్ కిషన్ మరణించిన విషయం తెలుసుకొని చిన్ననాటి క్లాస్మేట్స్ చేయూత మిత్ర ఫౌండేషన్ అధ్యక్షులు కుంబాల సుధాకర్ రెడ్డి, కిషన్ కుటుంబానికి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 20,000 రూపాయలు వారి కుటుంబానికి అందజేయడం జరిగినది కిషన్ కు భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు వారిని ఓదార్చి చేయూత మిత్ర ఫౌండేషన్ వారి కుటుంబాన్ని ఓదార్చి చిన్ననాటి మిత్రుడు మరణించడంతో తోటి క్లాస్మెంట్లు మృతి చెందిన కిషన్ ఫోటోకి పూలమాలలేసి నివాళులర్పించారు ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న కుంభాల సుధాకర్ రెడ్డి, కదిరే రవి, మాదాసు నాగరాజు, బాధ గోపి, మందుగుల శ్రీధర్, సాదు సాయి రెడ్డి, మహమ్మద్ బాబా, బంధారపు లక్ష్మారెడ్డి,దూస శ్రీనివాస్ తదితరులు మిత్రబృందం పాల్గొన్నారు

## సమీక్షా సమావేశం నిర్వహించిన ఎంపిడిఓ



**జహీరాబాద్, మార్చి 16 (మన వార్త):** జహీరాబాద్ నియోజకవర్గం న్యాల్కల్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి నరేష్ బాబు కార్యదర్శులతో, ఉపాధి హామీ సిబ్బందితో సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. నర్సరీల పరిరక్షణతో పాటు, వేసవి కాలం త్రాగునీటి సమస్య రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఎంపిడిఓ సూచించారు. 100 శాతం ఇంటి పన్నుల వసూళ్లు మొదలగు వాటి పై చర్చించారు. ఈ సమావేశంలో ఇంచార్జి ఎంపిడిఓ నరేష్ బాబు, ఎంపీఓ సౌజన్య, ఏపీఓ రంగారావు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## నాసిరకంగా సీసీ రోడ్ల నిర్మాణాలు



**–పర్యవేక్షణ చేయాల్సిన పంచాయతీ రాజ్ ఇంజనీర్లు లేనప్పుడు నిర్మాణాలు...**

**వాజేడు మార్చి 16 మనవార్త** వాజేడు మండలంలోనీ వివిధ గ్రామాలలో పంచాయతీ రాజ్ ఇంజనీర్లు రోడ్డు నిర్మాణం ప్రదేశంలో లేనప్పుడు గుత్తేధర్ సీసీ రోడ్లను నిర్మాణం చేస్తున్నారు.ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నుండి నిధులు సిమెంట్ రోడ్ల నిర్మాణానికి సెంక్షన్ కావడంతో పంచాయతీ రాజ్ ఇంజనీర్ల పర్యవేక్షణ లేకుండా సిమెంట్ రోడ్ల నిర్మాణం చేస్తుండటంతో ఇసుక,స్విప్స్,సిమెంట్ మిల్లార్లలో కలిపే సమయంలో సిమెంట్ తక్కువగా వేసి రోడ్ల నిర్మాణం చేస్తున్నారని గ్రామాలలోనీ ప్రజలు అంటున్నారు.గత సంవత్సరంలో పంచాయతీ రాజ్ ఇంజనీర్ల పర్యవేక్షణ లేనప్పుడు సీసీ రోడ్లు నాసిరకంగా నిర్మించడంతో నెలరోజుల లోపే రోడ్డు పగుళ్ళు ఏర్పడ్డాయి.గుత్తేధర్ సీసీ రోడ్డు మొదలు పెట్టినప్పుడు ఇసుక,స్విప్స్ లో సరిపోయేంత సిమెంట్ వేసి,రోడ్డు నిర్మాణం పూర్తి అయిపోయే సమయంలో సిమెంట్ తక్కువగా వేయడంతో నెలరోజుల వ్యవధిలోనే రోడ్డు పగుళ్ళు ఏర్పడ్డాయి.సీసీ రోడ్ల నిర్మాణ సమయంలో పంచాయతీ రాజ్ ఇంజనీర్లు రోడ్డు వద్ద ఉన్నప్పుడే నిర్మాణం చేయాలనీ మండలలోని ప్రజలు కోరుతున్నారు.

## ముందస్తు అరెస్ట్ అయిన అంగన్వాడి టీచర్లను విడిపించిన సిడిపిఓ సూపర్వైజర్



**ఎల్లారెడ్డిపేట మార్చి 16: (మన వార్తా ప్రతినిధి)**రాజన్న సిరిసిల్ల జిల్లా: ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని అంగన్వాడీ టీచర్ల సమస్యల పరిష్కారానికి నేడు హైదరాబాదు లోని అసెంబ్లీ ముట్టడికి వెళుతున్న టీచర్ల ముందస్తు అరెస్ట్ అయిన విషయం తెలిసిందె, ఇట్టి విషయాన్ని తెలుసుకున్న సిడిపిఓ గుర్రం ఉమారాణి, ఎల్లారెడ్డిపేట సెక్టార్ సూపర్వైజర్ జి.అనూష ఎల్లారెడ్డిపేట ఎస్సై రాహుల్ రెడ్డితో మాట్లాడి హుటాహుటిన పోలీస్ స్టేషన్కు చేరుకొని అంగన్వాడి టీచర్లను అధికారుల పూచికత్తుతో విడిపించి తీసుకెళ్లారు

## భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ప్రతిష్ట ఉత్సవాలలో పాల్గొన్న మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్ రెడ్డి



**చిన్న శంకరంపేట మార్చి 16 ( మన వార్త ప్రతినిధి)** చిన్నశంకరంపేట మండలం బాగీర్తి పల్లి గ్రామంలో మల్లికార్జున స్వామి దేవాలయంలో ప్రతిష్ట, కళ్యాణ మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు, మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి, నియోజకవర్గం ఇంచార్జి కంఠారెడ్డి తిరుపతి రెడ్డి, మాజీ జెడ్పీటిసి మాధవి రాజు లు హాజరయ్యారు గ్రామంలోని యాదవ సంఘం ఆధ్వర్యంలో వచ్చిన అతిథులను భాజా భజంత్రీలతో ఘన స్వాగతం పలికారు, శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయం రేణుక మాత దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం వచ్చిన అతిథులను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవాలయాల నిర్మాణాలు చేపట్టి ప్రతిష్టత చేపట్టి ఈ ఉత్సవాలు నిర్వహించడం, మల్లికార్జున స్వామి కృపతో గ్రామంలోని ప్రజలు పాడిపంటలతో సుఖసంతోషాలతో ఉండాలని దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు వారు తెలిపారు, స్వామివారి కృప కటాక్షాలతో ఈ ప్రాంత ప్రజలతోపాటు పరిసర ప్రాంత ప్రజలంతా కూడా సంతోషంగా ఉండాలని గ్రామాలలో దేవాలయాలు నిర్మాణాలు చేపట్టి ఆధ్యాత్మికత నెలకొల్పడం జరుగుతుందని, దేవాలయాల నిర్మాణానికి తమ వంతు సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని తెలిపారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ సావిత్రి పోచయ్య యాదవ్, మాజీ సర్పంచ్ సూల్ల దయానంద్ యాదవ్, యాదవ సంఘం గ్రామ అధ్యక్షుడు అయితర బోయిన మహేష్, ఉపాధ్యక్షుడు సంజీవ్ యాదవ్, సూరారం సర్పంచ్ నాగరాజు, మాజీ సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు యాదగిరి యాదవ్, వివిధ గ్రామాల సర్పంచులు ఉపసర్పంచ్లు కార్యకర్తలతో పాటు, నాయకులు లక్ష్మారెడ్డి, ప్రభాకర్, రాజు, మహిపాల్ రెడ్డి, పాండు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## పూర్వవిద్యార్థుల ఆర్థిక సహాయం



**కొడిమ్యాల : మార్చి 16 మనవార్త ప్రతినిధి** కొడిమ్యాల మండల కేంద్రానికి చెందిన ఏడెల్లి బాబు తండ్రి ఏడెల్లి మల్లయ్య మూడు రోజుల క్రితం మరణించగా బాబు కూడా గతం లో మరణించాడు ఇంటి పెద్దదిక్కు ఇద్దరిని కోల్పోయారు పరిస్థితి తెలుసుకున్న బాబు తో పదవతరగతి చదువుకున్న స్నేహితులు 8000 వెయ్యిల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు, ఈ కార్యక్రమంలో మొగిలిపాలెం శ్రీనివాస్, భోగ రవి, వార్డు సభ్యుడు చిట్టిపాక రమేష్ తదితరులు పాల్గొన్నారు

## బొల్లారంలో ఇల్లు దగ్ధం 20 వేల రూపాయలు, క్వింట బియ్యం బాధితులకు అందించిన రెవిన్యూ గిర్ధవర్ కుమారస్వామి



**వాజేడు మార్చి 16 మనవార్త** మండలంలోని మురుమూర్ గ్రామపంచాయతి బొల్లారం గ్రామంలో ఆదివారం రాత్రి అగ్ని ప్రమాదనికి ఇల్లు కాలిపోయింది.బడిశా రాధా అను గిరిజన మహిళా ఇల్లు కాలిపోవడంతో విషయం తెలుకుసుకున్న వాజేడు రెవిన్యూ గిర్ధవర్ కుమారస్వామి ప్రమాద సంఘటనను పరిశీలన చేసి,తక్షణ ప్రభుత్వ సాయంగా 20 వేల రూపాయలు,క్వింట బియ్యం ప్రమాదం జరిగిన ప్రదేశంలో అందించారు.

## 108 కలశాలతో ఘనంగా కోటి తలంబ్రాల దీక్ష

**–రాంసాగర్ రామాలయం నుండి భద్రాచలానికి తలంబ్రాలు...**

**–రామకోటి రామరాజుకు రామాలయ కమిటీ సన్మానం...**



**రాయపోల్ మార్చి 16 (మన వార్త).**భద్రాచల సీతారాముల కళ్యానానికి అందించే గోటి తలంబ్రాల కార్యక్రమం కోటి తలంబ్రాల దీక్ష సిద్దిపేట జిల్లా రాయపోల్ మండల్ రాంసాగర్ గ్రామంలో రామాలయం కమిటీ ఆధ్వర్యంలో సోమవారం నాడు ఘనంగా జరిగింది. శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు భద్రాచలం నుండి తీసుకొచ్చిన గోటి తలంబ్రాలను హనుమాన్ దేవాలయం నుండి రామాలయం వరకు 108 కలశాలలో నింపి బాజా బజంత్రిలతో, కాషాయ జెండాలతో గ్రామ పురవీధుల గుండా భగవన్నామ స్మరణతో భారీ ర్యాలీతో రామాలయంకు చేరుకున్నారు. భక్తులచే 3గంటల పాటు రామనామ స్మరణ చేయిస్తూ గోటితో వడ్లను ఓలిచి తలంబ్రాలుగా మార్చారు. భక్తులు అక్కడే రామకోటి రామరాజుకు అందజేశారు. 4సారి కళ్యానానికి 3క్వింటాల గోటి తలంబ్రాలు తెలంగాణ రాష్ట్రం నుండి అందిస్తున్నామని రామకోటి రామరాజు తెలిపారు. మేము భద్రాచలం వెళ్లలేక పోయిన కూడా, మేము ఓలిచే తలంబ్రాలు భద్రాచల కళ్యానానికి వెళ్లడం ఎన్నో జన్మల పుణ్యఫలం భక్తులు ఆనందాన్ని వెళ్లుబుచ్చారు. ఇంతటి అదృష్టాని అందించిన రామకోటి రామరాజును రామాలయం కమిటీ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రామాలయం కమిటీ సభ్యులు, గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

## కరెంటు కష్టాలు మొదలయ్యాయి...



**– రైతులు కోసం ధర్నా చేస్తా...**

**–మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి...**

**చిన్నశంకరంపేట మార్చి 16( మన వార్త ప్రతినిధి)** మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ చెప్పిన విధంగానే కరెంటు కష్టాలు మొదలయ్యాయని మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి స్థానిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలిపారు. సోమవారం ఆమె చిన్న శంకరం పేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ, రేవంత్ రెడ్డి పరిపాలనలో మాటలేమో కోటాలు దాటుతున్నాయి చేతలు గడప దాటడం లేదని, కరెంటు సరిగా రాకపోవడంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రైతులు పడిరాని పాట్లు పడుతున్నారని, విద్యుత్ కోసం రైతులు ఇబ్బందులకు గురవుతున్నట్లు తెలిపారు. అసెంబ్లీలో తమ పార్టీ ఎమ్మెల్యేలు కరెంట్ విషయంలో ప్రభుత్వాన్ని కరెంట్ విషయంలో ప్రభుత్వాన్ని నిలదీసేందుకు అసెంబ్లీలో మాట్లాడుతారని తెలిపారు. లేనిపక్షంలో తమ పార్టీ రైతులతో పంటలు పరిశీలించి ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు పట్లూరి రాజు, మాజీ జెడ్పీటిసి మాధవి, లక్ష్మారెడ్డి, పూలపల్లి యాదగిరి యాదవ్, సూల సావిత్రి పోచయ్య, దయానంద్ యాదవ్, ప్రభాకర్, గొండ స్వామి యాదవ్, ఏమ చంద్రం, మహిపాల్ రెడ్డి, పాండు, తదితరులు పాల్గొన్నారు

## షోకాజ్ ఇచ్చినా ఆగని అక్రమ నిర్మాణాలు రోడ్డుపైనే ఇసుక, ఇటుకలు ప్రజలకు ఇబ్బందులు




**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, మార్చి 16 మన వార్త :**అల్వాల్ సర్కిల్లో అక్రమ భవన నిర్మాణాలు మరోసారి చర్చనీయాంశంగా మారాయి. గోల్నాక మరియు వెంకటేశ్వర ఎంక్లేవ్ సూర్య నగర్ ప్రాంతాల్లో అనుమతులకు మించి భవన నిర్మాణాలు జరుగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే సంబంధిత అధికారుల నుంచి షోకాజ్ నోటీసులు జారీ అయినప్పటికీ నిర్మాణ పనులు ఆగకపోవడం స్థానికుల్లో అనుమానాలకు తావిస్తోంది.గోల్నాక లో షోకాజ్ తర్వాత కూడా కొనసాగుతున్న నిర్మాణం అల్వాల్ సర్కిల్ పరిధిలోని గోల్నాక ప్రాంతంలో కేవలం 60 గజాల స్థలంలో సరైన సెట్బ్యాక్లు లేకుండానే స్టిల్ట్ ప్లస్ టూ (స్టిల్ట్ +2) భవనం నిర్మాణం చేపట్టినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ నిర్మాణాన్ని పరిశీలించిన టౌన్ ప్లానింగ్ అధికారులు సెట్బ్యాక్లు లేకపోవడం మరియు మున్సిపల్ నిబంధనలు ఉల్లంఘించబడినట్లు గుర్తించి ముందుగానే షోకాజ్ నోటీసు జారీ చేసినట్లు సమాచారం.అయితే నోటీసు జారీ అయినప్పటికీ సంబంధిత బిల్డర్ అధికారుల ఆదేశాలను పట్టించుకోకుండా మళ్లీ నిర్మాణ పనులు కొనసాగిస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు. ఇరుకైన వీధిలో నిర్మాణం జరగడం వల్ల పక్కింటి నివాసితులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇళ్లకు అతి సమీపంలో నిర్మాణ పనులు కొనసాగుతుండటంతో గోడలు దెబ్బతింటాయనే భయం వ్యక్తం చేస్తున్నారు.రోడ్డుపైనే ఇసుక, కంకర కుప్పలు ఉండటంతో దుమ్ము ఎక్కువగా ఎగసి కాలనీలోని ఇళ్లలోకి చేరుతోందని నివాసితులు చెబుతున్నారు. చిన్న పిల్లలు, వృద్ధులు శ్వాస సంబంధిత సమస్యలు ఎదుర్కొనే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఈ మట్టి రోడ్డంతా వ్యాపించి ప్రమాదాలకు దారి తీసే అవకాశం ఉందని కూడా పేర్కొంటున్నారు.అధికారులపై ప్రశ్నలు అల్వాల్ సర్కిల్ పరిధిలో రెండు ప్రాంతాల్లో ఇలాంటి ఆరోపణలు వినిపిస్తున్న నేపథ్యంలో స్థానికులు అధికారులపై ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. ఇప్పటికే షోకాజ్ నోటీసు జారీ అయిన నిర్మాణం ఎలా కొనసాగుతోంది? నిర్మాణ సామగ్రి రోడ్డుపైనే ఉండటం అధికారుల దృష్టికి రాలేదా? అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి.నగరంలో అక్రమ నిర్మాణాలను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకుంటామని తరచూ అధికారులు ప్రకటిస్తున్నప్పటికీ, భూమి స్థాయిలో అమలు ఎంతవరకు జరుగుతోంది అన్న సందేహం వ్యక్తమవుతోంది.తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ ఈ నేపథ్యంలో కాలనీవాసులు అల్వాల్ టౌన్ ప్లానింగ్ విభాగం మరియు ఉన్నతాధికారులు వెంటనే స్పందించాలని కోరుతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న నిర్మాణాలను పరిశీలించి అవసరమైతే పనులను తక్షణమే నిలిపివేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు.అలాగే రోడ్డుపైనే నిల్వ చేసిన నిర్మాణ సామగ్రిని వెంటనే తొలగించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. నగరంలో ఇలాంటి అక్రమ నిర్మాణాలు పెరుగుతుండటం భవిష్యత్తులో పార్కింగ్, డ్రైనేజ్, అగ్ని ప్రమాదాల వంటి సమస్యలకు దారి తీసే అవకాశం ఉందని స్థానికులు హెచ్చరిస్తున్నారు.మొత్తానికి అల్వాల్ సర్కిల్ పరిధిలో వెలుగులోకి వచ్చిన ఈ రెండు సంఘటనలు అధికారుల దృష్టికి వెళ్లిన తర్వాత ఎలాంటి చర్యలు తీసుకుంటారన్నది ఆసక్తికరంగా మారింది. ప్రజల ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకుంటారా లేదా అన్నది వేచి చూడాల్సి ఉంది.

## జీహెచ్ఎంసీ కమిషనర్ను కలిసిన మాజీ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మార్చి 16 మన వార్త :** అల్వాల్ జిహెచ్ఎంసి మచ్చ బొల్లారం డివిజన్ల అభివృద్ధి పనులు మరియు పెండింగ్లో ఉన్న సమస్యలపై జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్. వి . కర్ణన్ ను మాజీ కార్పొరేటర్, డివిజన్ ఇన్చార్జ్ రాజ్ జితేందర్ నాథ్ కలుసుకున్నారు. ఈ సమావేశంలో ఈస్ట్ ఆనంద్ బాగ్ కార్పొరేటర్ వై . ప్రేమ్ కుమార్ కూడా పాల్గొన్నారు.హైదరాబాద్ లోని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో మచ్చ బొల్లారం పరిధిలోని 190 మరియు 191 డివిజన్లకు సంబంధించిన పలు అభివృద్ధి అంశాలపై విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా చాలా కాలంగా పెండింగ్లో ఉన్న ఫైళ్లు, ప్రస్తుతం కొనసాగుతున్న అభివృద్ధి పనులు, మౌలిక వసతుల మెరుగుదల వంటి అంశాలను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు.డివిజన్ పరిధిలో రోడ్లు, డ్రైనేజీలు, కాలనీలలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, ప్రజలకు అవసరమైన సేవలు వేగంగా అందించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సమావేశంలో వివరంగా చర్చ జరిగింది. అలాగే కొన్ని ప్రాంతాల్లో ఎదురవుతున్న పరిపాలనా సమస్యలను కూడా కమిషనర్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.ఈ సందర్భంగా కమిషనర్ ఆర్.వి. కర్ణన్ సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను సమీక్షించారు. ప్రజల సంక్షేమం దృష్ట్యా పెండింగ్లో ఉన్న అంశాలను త్వరితగతిన పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వ యంత్రాంగం మరియు ప్రజా ప్రతినిధులు కలిసి పని చేయాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా నాయకులు అభిప్రాయపడ్డారు. డివిజన్ అభివృద్ధికి అవసరమైన పనులు వేగంగా పూర్తి చేయడానికి పరిపాలనా సహకారం అందించాలని వారు కమిషనర్ను కోరారు మచ్చ బొల్లారం పరిధిలో ప్రజల సమస్యల పరిష్కారం కోసం సహకారం అందిస్తూ, ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నందుకు జీహెచ్ఎంసీ కమిషనర్కు మాజీ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ మరియు కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా డివిజన్ అభివృద్ధికి అవసరమైన చర్యలు కొనసాగిస్తామని వారు పేర్కొన్నారు.

# వైద్య ఖర్చులు నేనే భరిస్తా మైనంపల్లి భరోసా...



**చిన్న శంకరంపేట మార్చి 16( మన వార్త ప్రతినిధి)** చిన్న శంకరంపేట మండలం కొరివిపల్లి గ్రామానికి చెందిన బంటు నర్సింలు ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై తీవ్ర గాయాలు కావడంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ నేడు ఇంటికి చేరుకున్న ఆయనను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు పరామర్శించారు, వైద్య ఖర్చుల నిమిత్తం 25 వేల రూపాయలు అందిస్తున్నట్లు తెలిపారు, కొరివిపల్లి గ్రామానికి ఒక వాహనాన్ని ఏర్పాటు చేసుకోవాలని వాహన ఖర్చులు భరిస్తానని ఎవరికి ఎలాంటి అనారోగ్య సమస్య వచ్చిన వారిని వెంటనే ఆసుపత్రికి తరలించాలని ఆయన గ్రామస్తులకు సూచించారు, ఎలాంటి ఇబ్బందులు ఉన్నాయో ముందుగానే సమాచారం అందిస్తే నేమ్స్ ఆసుపత్రియా లేదా ఇతర ఆస్పత్రికి తరలించాలని ఆలోచన చేసి వైద్యులతో మాట్లాడి వైద్యులను అందుబాటులో ఉంచడం జరుగుతుందని, ఆసుపత్రి ఖర్చులు కూడా తానే భరిస్తానని ఈ సందర్భంగా ఆయన గ్రామస్తులకు తెలిపారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, సర్పంచ్ పుల్లారావు ఉపసర్పంచ్ నరసింహులు, మాజీ జెడ్పిటిసి కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు పోతరాజు రమణ, శ్రీమాన్ రెడ్డి, మాజీ ఎంపీపీ అరుణ ప్రభాకర్, మాజీ సొసైటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, రాజు రెడ్డి, సురేందర్ నాయక్, యాదవరావు, లింగమూర్తి, చిరంజీవి, రమేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## సనాతన ధర్మ సేవా సంఘ్ ఆధ్వర్యంలో ఘనంగా 4వ పుష్ప హోలీ మిలన్ కార్యక్రమం




**మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, మార్చి 16 మన వార్త :** సనాతన సంప్రదాయాలను పరిరక్షిస్తూ సామాజిక ఐక్యతను పెంపొందించాలనే ఉద్దేశంతో సనాతన ధర్మ సేవ సంఘ్ ఆధ్వర్యంలో నిర్వహించిన 4వ పుష్ప హోలీ మిలన్ కార్యక్రమం ఆదివారం సాయంత్రం తుల్జా భవాని గ్రౌండ్ ప్రాంగణంలో ఘనంగా జరిగింది. ఈ వేడుకకు భక్తులు, సామాజిక ప్రముఖులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు భారీ సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు."ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్" అనే నినాదంతో నిర్వహించిన ఈ కార్యక్రమం భక్తి భావన, సాంస్కృతిక సంప్రదాయాలు మరియు సామాజిక ఐక్యతను ప్రతిబింబించింది. హోలీ పండుగ ప్రత్యేకతను ప్రతిబింబించేలా పుష్పాలతో హోలీ ఆడుతూ భక్తులు ఆనందోత్సాహాలతో పాల్గొన్నారు. కార్యక్రమం ప్రారంభంలో భజనలు, ఆధ్యాత్మిక సందేశాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి వాతావరణాన్ని భక్తిమయంగా మార్చారు. ఈ కార్యక్రమానికి మర్రి రాజశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నిర్వాహకులను అభినందించారు. సమాజంలో ఐక్యతను పెంపొందించే ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం చాలా అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. సనాతన ధర్మం అందించే విలువలు మన సమాజాన్ని బలపరుస్తాయని, యువత కూడా ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. అలాగే ఇస్కాన్ టెంపుల్‌కు చెందిన స్వామీజీ దామోదర్ రెడ్డి గౌరవ అతిథిగా హాజరై భక్తులకు ఆధ్యాత్మిక సందేశాన్ని అందించారు. సనాతన ధర్మం మన జీవన విధానానికి మార్గదర్శకమని, ప్రేమ, శాంతి మరియు ఐక్యతను ప్రోత్సహించేదిగా ఉందని ఆయన తెలిపారు. భక్తులందరికీ ఆశీర్వచనాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి కూడా కార్యక్రమంలో పాల్గొని నిర్వాహకులను అభినందించారు. సమాజంలో సాంప్రదాయ విలువలను నిలబెట్టే ఇలాంటి కార్యక్రమాలు మరింతగా నిర్వహించాలని ఆమె అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు పుష్ప హోలీ ఆడుతూ ఆనందాన్ని పంచుకున్నారు. పుష్పాలతో నిర్వహించిన ఈ ప్రత్యేక వేడుకలో కుటుంబ సమేతంగా వచ్చిన భక్తులు ఉత్సాహంగా పాల్గొని ఆధ్యాత్మిక వాతావరణాన్ని ఆస్వాదించారు. కార్యక్రమంలో భక్తి గీతాలు, సాంస్కృతిక ప్రదర్శనలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో సహకరించిన అతిథులు, భక్తులు, సేవకులు మరియు ప్రజలందరికీ సనాతన ధర్మ సేవా సంఘ్ నిర్వాహకులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా సనాతన విలువలు, సాంస్కృతిక సంప్రదాయాల పరిరక్షణ మరియు సామాజిక ఐక్యత కోసం మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని వారు తెలిపారు. మొత్తానికి తుల్జా భవాని గ్రౌండ్‌లో నిర్వహించిన ఈ పుష్ప హోలీ మిలన్ కార్యక్రమం భక్తి, సాంస్కృతిక సంప్రదాయాలు మరియు సామాజిక ఐక్యతకు ప్రతీకగా నిలిచి పాల్గొన్న భక్తులందరికీ మరపురాని అనుభూతిని అందించింది.

## మల్లికార్జున స్వామి కళ్యాణం ఉత్సవానికి హాజరైన సికింద్రాబాద్ మాజీ ఎంపి మెదక్ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి



**చిన్న శంకరంపేట మార్చి 16 ( మన వార్త ప్రతినిధి)** చిన్న శంకరంపేట మండలం భాగిర్తిపల్లి గ్రామంలో శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామీ దేవాలయ ప్రతిష్ట కల్యాణోత్సవానికి మెదక్ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు సికింద్రాబాద్ మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ హాజరయ్యారు, ఉత్సవాలకు హాజరైన వారికి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భాజ భజంత్రీలతో ఘన స్వాగతం పలికారు అనంతరం దేవాలయంలో వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వారిని శాలువాలతో ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో దేవాలయాలు నిర్మించి భక్తి కార్యక్రమాలు చేపట్టడం సంతోషంగా ఉందని ప్రతి ఒక్కరిలో భక్తి భావన పెంచుకొని ఆధ్యాత్మికతను పెంపొందించుకోవాలని వారు సూచించారు, స్వామివారి కృపా కటాక్షాలతో ఈ ప్రాంత ప్రజలతోపాటు రాష్ట్ర ప్రజలంతా కూడా సుఖసంతోషాలతో సుభిక్షంగా ఉండాలని పాడిపంటలు సమృద్ధిగా పండాలని రైతులంతా కూడా సంతోషంగా ఉండాలని వారు స్వామివారిని కోరుకున్నట్టు తెలిపారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ సావిత్రి పోచయ్య యాదవ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు మోహన్ నాయక్, మాజీ జెడ్పిటిసి పోతరాజు రమణ, మాజీ సర్పంచ్ దయానంద యాదవ్, శ్రీమాన్ రెడ్డి, రాజు రెడ్డి, రాజ్ కుమార్ గౌడ్, పవన్ గౌడ్, ఇంత గ్రామాల సర్పంచులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బయ్యారంలో రైతులకు అవగాహన కార్యక్రమం

**-రైతులు ఆధునిక వ్యవసాయం మీద అవగాహన కలిగి ఉండాలి...**
**-ఆత్మ కమిటీ చైర్మన్ మల్లారెడ్డి...**

**గజ్వేల్ మార్చ్ 16 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం బయ్యారం గ్రామంలో ఆత్మ కమిటీ చైర్మన్ మద్దూరి మల్లారెడ్డి, ఆత్మ కమిటి డైరెక్టర్ సయ్యద్ బాబా అధ్యర్యంలో హెర్బిసైడ్ టాలెంటర్ వారి మీటింగ్ ను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బయ్యారం గ్రామ సర్పంచ్ శ్రీమతి మైసానీ.కళ్యాణి-ప్రశాంత్, ఉప సర్పంచ్ మహిపాల్ రెడ్డి, మరియు గజ్వేల్ మండల ఏ ఓ నాగరాజు, ఏ డి ఏ బాబునాయక్ ,ఏ ఈ ఓ గ్రామ రైతులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పత్తి పంట సాగు విధానం గురించి మరియు పంటల మార్పిడి విధానాల గురించి వ్యవసాయంలో తక్కువ పెట్టుబడి పెట్టి ఎక్కువ దిగుబడులు ఎలా వస్తాయి అని రైతులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు



# కారు-ద్విచక్ర వాహనం ఎదురెదురుగా ఢీకొని ఒకరికి గాయాలు




**శంకరపట్నం:మార్చి16(మనవార్త ప్రతినిధి)**కారు-ద్విచక్ర వాహనం ఎదురెదురుగా ఢీకొని ఒకరికి గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళితే శంకరపట్నం మండలం తాడికల్ రాజీవ్ రహదారిపై వాటర్ ట్యాంక్ దగ్గర మోటార్ సైకిల్ మరియు కారు ఎదురెదురుగా ఢీకొన్న ఘటనలో మోటార్ సైకిల్ మీద అన్నారం నుండి కేశవపట్నం వెళుతున్న మానకొండూర్ మండలం అన్నారం గ్రామానికి చెందిన పాకాల రాఘవరెడ్డి(51) అన్నారం నుండి కేశవపట్నం వెళ్తుండగా మార్గమధ్యలో తాడికల్ వాటర్ ట్యాంక్ దగ్గర ఎదురుగా వస్తున్న కారు ఢీకొనడంతో రాఘవరెడ్డి తలకు బలమైన గాయం తగిలి రోడ్డు మీద పడ్డాడు. అది చూసిన స్థానికులు108 అంబులెన్స్ కి ఫోన్ చేయడంతో 108 సిబ్బంది ఈఎంటి గూడూరి సతీష్ రెడ్డి, పైలట్ ఖాజా ఖలీల్ ఉల్లా సంఘటన స్థలానికి హుటాహుటిన చేరుకొని క్షతగాత్రున్ని అంబులెన్స్ లోనికి తీసుకొని ప్రథమ చికిత్స అందిస్తూ కరీంనగర్ ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించారు.

## చేగుంట క్రికెట్ క్రీడాకారులను అభినందించిన ఉపసర్పంచ్ మహ్మద్ రఫీ...




**చేగుంట మార్చి 16 ( మన వార్త ప్రతినిధి)** చేగుంట క్రికెట్ క్రీడాకారులు కామారెడ్డి జిల్లా తిప్పాపూర్ గ్రామంలో టోర్నమెంట్లో చేగుంట టీం గెలుపొందడం జరిగింది. ఫైనల్ మ్యాచ్ లో చేగుంట జట్టు 122 పరుగులు మొదటి బ్యాటింగ్ చేయగా, తిప్పాపూర్ 62 పరుగులు మాత్రమే చేసి ఓడిపోవడం జరిగింది. చేగుంట టీం భారీ విజయం నమోదు చేసుకుంది. గెలుపొందిన క్రీడాకారులను చేగుంట ఉపసర్పంచ్ మొహమ్మద్ రఫీ అభినందించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేగుంట కు ముందు ముందు క్రికెట్లో ముందుకు వెళ్ళి విజయాలు సాధించి చేగుంట కు పేరు ప్రపంచమంతా తెలిసే విధంగా యువకులు ముందుకు సాగాలన్నారు, యువకులు మత్తుకు బానిస కాకూడదని , మంచి విషయాలు నేర్చుకొని మంచి పేరు తెచ్చుకోవాలని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని యువకులకు సూచించారు . ఈ ఫైనల్లో బెస్ట్ బ్యాట్మెన్ ముఖిద్ ను ప్రకటించడం జరిగింది చేగుంట జట్టు కెప్టెన్, మహేష్, ప్రవీణ్, నవీన్, ముఖిద్ సల్మాన్, మహేష్, వినయ్, శంకర్, బాబు, యశ్వంత్, చింటూ, సాయి, తేజ, చరణ్, క్రీడాకారులు ఆడి గెలవడం జరిగినది గెలిచిన టీముని చేగుంట మండల ఉపసర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు మహమ్మద్ రఫీ అభినందించాడు

## మానవత్వం చాటుకున్న ఆర్మీ జవాన్ గుండబోయిన రమేష్ యాదవ్...



**వీణవంక, మార్చ్ 16 (మనవార్త ):**వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన నేరెళ్ల శ్రీరామ్‌కు కొంతకాలం క్రితం బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో ఆయన తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. కుటుంబ సభ్యులు వెంటనే ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. అయితే చికిత్స కోసం ఇప్పటికే దాదాపు రూ. 12 లక్షల వరకు ఖర్చు కావడంతో కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటోంది. సాధారణ పరిస్థితుల్లోనే జీవనం సాగించే ఈ కుటుంబానికి వైద్య ఖర్చులు భారంగా మారాయి. ఈ విషయం తెలుసుకున్న జమ్మికుంట మండలం కొరపెల్లి గ్రామానికి చెందిన ఇండియన్ ఆర్మీ జవాన్ గుండబోయిన రమేష్ యాదవ్ మానవత్వం చాటుకున్నారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించేందుకు స్వయంగా వారి ఇంటికి వెళ్లి, నేరెళ్ల శ్రీరామ్‌కు తన వంతుగా రూ. 5,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ యాదవ్ మాట్లాడుతూ, కష్టాల్లో ఉన్నవారిని ఆదుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రస్తుతం శ్రీరామ్ కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో దాతలు ముందుకు వచ్చి సహాయం అందించాలని కోరారు. రమేష్ యాదవ్ చూపిన మానవత్వానికి గ్రామస్తులు అభినందనలు తెలియజేశారు. కష్టసమయంలో సహాయం చేసి ఆర్మీ జవాన్ గొప్ప మనసు చూపారని ప్రశంసించారు.

## తూంపల్లి యువకుల ఖత్తర్ బృందం సేవలు అభినందనీయం గ్రామంలో నిరుపేదలకు అండగా నిలుస్తున్న యువత



**నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలం (మన వార్త) మార్చ్ 16** బతుకు తెరువు కోసం ఖత్తర్ దేశానికి వెళ్లిన తూంపల్లి గ్రామానికి చెందిన యువకులు అక్కడ ఒక బృందంగా ఏర్పడి తమ గ్రామ ప్రజలకు ఆదర్శంగా నిలుస్తున్నారు. గ్రామంలో ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న కుటుంబాలను గుర్తించి తమ వంతు సహాయాన్ని అందిస్తూ మానవతను చాటుతున్నారు. ఇటీవల పెళ్లి చేసుకున్న మంజుల అనే యువతికి తల్లిదండ్రులు లేకపోవడంతో ఆమె పరిస్థితిని గమనించిన ఖత్తర్ బృందం రూ. 5,000 ఆర్థిక సహాయం అందించింది. అలాగే నిరుపేద కుటుంబానికి చెందిన నరసయ్య అనారోగ్యంతో బాధపడుతున్నారని తెలుసుకొని ఆయన వైద్య ఖర్చుల కోసం రూ. 45,000 సహాయం చేశారు. అదేవిధంగా రమేష్ అనే యువకుడు అకాల మరణం చెందడంతో ఆయన కుమార్తె పేరుపై రూ. 13,000 డిపాజిట్ చేశారు. అలాగే రజినీస్ అనే వ్యక్తి చెట్టు మీద నుంచి పడిపడి మరణించడంతో ఆ కుటుంబానికి రూ. 12,000 ఆర్థిక సహాయం అందించారు. ఈ విధంగా గ్రామంలో ఆర్థిక సమస్యలతో ఇబ్బంది పడుతున్న కుటుంబాలకు ఖత్తర్ బృందం అండగా నిలుస్తూ సహాయం చేయడం పట్ల తూంపల్లి గ్రామ ప్రజలు ఆ బృంద సభ్యులను అభినందిస్తూ ప్రశంసలు కురిపిస్తున్నారు. సహాయం అందిస్తున్న ఖత్తర్ బృందం సభ్యుల్లో కాసుల పెద్ద లింగం, జింక శేఖర్, కాసుల రాజన్న, బైకన్ మురళి, రావుట్ల రవీందర్, గుర్రపు సాయన్న, కేతావత్ రాజేష్ తదితరులు ఉన్నారు.

# మచ్చ బొల్లారంలో ఘనంగా రంజాన్ తోహ్ఫా పంపిణీ

**-250 కుటుంబాలకు పండుగ ఆనందాన్ని పంచిన కాంగ్రెస్ నాయకులు...**




**మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, మార్చి 16 మన వార్త :** పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని అల్వాల్ జీహెచ్ఎంసీ సర్కిల్ పరిధిలోని 191వ డివిజన్ మచ్చ బొల్లారం ప్రాంతంలో ముస్లిం సోదరులకు రంజాన్ తోహ్ఫాలను ఘనంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం ద్వారా సుమారు 250 కుటుంబాలకు పండుగ సందర్భంగా తోఫా అందజేసి పండుగ ఆనందాన్ని పంచారు. ఈ కార్యక్రమాన్ని అల్వాల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నిమ్మ అశోక్ రెడ్డి, బొబ్బిలి సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు శ్రీశైలం యాదవ్ , కాంగ్రెస్ నాయకురాలు బబిత, శ్రీనివాస్ గౌడ్ , వీనస్ మేరీ , సూర్య కిరణ్, లడ్డు రెడ్డి, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు. అలాగే నూర్ మజీద్‌కు చెందిన సర్దార్ సాబ్ ఫరీద్, ఆరిఫ్, గౌస్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని ముస్లిం సోదరులకు తోహ్ఫాలను అందజేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం పేద మరియు అవసరమైన కుటుంబాలు కూడా పండుగను ఆనందంగా జరుపుకునేలా సహాయం చేయాలనే ఉద్దేశంతో ఈ తోహ్ఫాలను అందజేసినట్లు తెలిపారు. సమాజంలో అన్ని వర్గాల ప్రజలు కలిసి పండుగలను జరుపుకోవడం ద్వారా సౌభ్రాతృత్వం మరియు ఐక్యత మరింత బలపడుతుందని నాయకులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడానికి సహకరించిన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు మరియు మాజీ కార్పొరేటర్ రాజ్ జెతేందర్ నాథ్ కు నిర్వాహకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వారి సహకారం వల్లే ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తృతంగా నిర్వహించగలిగామని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు, స్థానిక ప్రజలు మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. రంజాన్ పండుగను ఆనందంగా జరుపుకునేందుకు తోడ్పడిన నాయకులకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. పండుగల సమయంలో అన్ని వర్గాల ప్రజలకు సహాయం చేయడం తమ బాధ్యతగా భావిస్తూ భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. మొత్తానికి మచ్చ బొల్లారం ప్రాంతంలో నిర్వహించిన ఈ రంజాన్ తోహ్ఫా పంపిణీ కార్యక్రమం పండుగ ఆనందాన్ని పంచడమే కాకుండా సమాజంలో ప్రేమ, ఐక్యత మరియు సౌభ్రాతృత్వాన్ని మరింత బలపరిచేలా నిలిచింది.

## మార్చి 31 లోపు ఇంటి పన్నులు వసూలు పూర్తి చేయాలి...

**-అధికారులను ఆదేశించిన స్థానిక సంస్థల ఆదరణ ఒక కలెక్టర్ భాస్కరరావు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి మార్చి 16** మార్చి 31 లోపు ఇంటి పన్ను వసూలను పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు మండల అధికారులను ఆదేశించారు సోమవారం రోజు ఆయన యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు ఈ సందర్భంగా కార్యాలయం నిర్వహణ రికార్డులు నిర్వహణ విధానాన్ని ఆయన పరిశీలించారు. సిబ్బంది హాజరు వివరాలను తనిఖీ చేసే గ్రామ ప్రజలకు సమయానికి సేవలు అందించే విధంగా పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీల అభివృద్ధికి ఇంటి పన్ను వసూలు ఎంతో ముఖ్యమని తెలిపారు. గ్రామంలోని ప్రతి ఇంటి నుంచి పన్ను వసూళ్లను మార్చి 31 లోపు 100 శాతం పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. బడుగులోపు పన్ను వసూలు పూర్తి చేయకపోతే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. గ్రామపంచాయతీ అభివృద్ధి పనులు సమర్థవంతంగా కొనసాగాలంటే ఆలయ వణువులు పెరగడం అవసరమని పేర్కొన్నారు. అనంతరం గ్రామంలోని నర్సరీలను సందర్శించాలని అధికారులకు సూచించారు. గ్రామంలో మొక్కల పెంపకం , వాటి సంరక్షణ పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఎక్కువ సంఖ్యలో మొక్కలు పెంచి గ్రామంలో నాటే కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ప్రతిరోజు పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. అందించే భోజనం రుచికరంగా శుభ్రంగా ఉందా లేదా అని విషయాలను స్వయంగా పరిశీలించిన అనంతరం విద్యార్థులకు పెట్టాలని తెలిపారు. పిల్లలకు పోషకాహారంతో కూడిన భోజనం అందాల చూడడం చాలా అవసరమని పేర్కొన్నారు. విద్యార్థుల ఆరోగ్యం , చదువు అభివృద్ధికి ఇది ఎంతో ఉపయోగకరం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ కిషన్ సంబంధిత అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## పెంచిన వంట గ్యాస్ ధరలు తగ్గించాలని సీపీఐ నిరసన




**శంకరపట్నం:మార్చి16(మనవార్త ప్రతినిధి)**పెంచిన వంట గ్యాస్ సిలిండర్ ధరలు తక్షణమే తగ్గించాలని డిమాండ్ చేస్తూ శంకరపట్నం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ)ఆధ్వర్యంలో ఖాళీ గ్యాస్ సిలిండర్ లను నెత్తిన ఎత్తుకొని.నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి పిట్టల సమ్మయ్య మాట్లాడుతూ,,కేంద్ర ప్రభుత్వం వరుసగా వంట గ్యాస్ ధరలను పెంచుతూ సాధారణ ప్రజలపై బారాన్ని మోపుతుందన్నారు.ఇప్పటికే పెరుగుతున్న ధరలతో ప్రజలు ఇబ్బందులు పడుతుండగా గ్యాస్ దరల పెంపు పేద మధ్యతరగతి కుటుంబాలకు మరింత భారమైందన్నారు.వెంటనే పెంచిన గ్యాస్,పెట్రోల్,డీజిల్ ధరలను తగ్గించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు లక్ష్మణ్,మారుతి,సమ్మయ్య,శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.


## నిజామాబాద్ జిల్లాలో రేషన్ దుకాణాల డీలర్ల ఎంపికకు దరఖాస్తుల ఆహ్వానం


జిల్లా షెడ్యూల్డ్ కులాల సేవా సహకార అభివృద్ధి సంస్థ లి., నిజామాబాద్

పత్రికా ప్రకటన

**నిజామాబాద్ జిల్లా ఆర్సి రిపోర్టర్ పి. సుధాకర్ ( మన వార్త) మార్చి 16** జిల్లా పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లాలో ఖాళీగా ఉన్న ఫెయిర్ ప్రైస్ షాప్ (రేషన్ దుకాణం) డీలర్ల నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా పౌర సరఫరాల అధికారి ఈ. విజయకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. 2025 26 సంవత్సరానికి గాను గ్రామాలు, వార్డుల వారీగా ఖాళీగా ఉన్న రేషన్ దుకాణాలకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు తెలిపారు. అభ్యర్థుల వయస్సు కనీసం 21 సంవత్సరాలు మరియు గరిష్టంగా 60 సంవత్సరాలు ఉండాలని పేర్కొన్నారు. విద్యార్హత కనీసం 10వ తరగతి ఉత్తీర్ణత కావాలి.అభ్యర్థులు స్థానిక నివాసితులు కావాలని, అలాగే నిర్దిష్టంగా రూ. 1.50 లక్షల వరకు భద్రతా డిపాజిట్ చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. ఎంపికైన డీలర్లు ఈ పోస్ (e`POS) యంత్రాల ద్వారా రేషన్ సరుకులను లబ్ధిదారులకు పంపిణీ చేయాల్సి ఉంటుంది.దరఖాస్తులను ఆన్‌లైన్ ద్వారా సమర్పించాల్సి ఉండగా, అభ్యర్థులు **https://tgobmms.cgg.gov.in** వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవాలని అధికారులు తెలిపారు. దరఖాస్తుల స్వీకరణ 17-03-2026 నుండి 24-03-2026 వరకు కొనసాగుతుందని చెప్పారు.పూర్తి వివరాల కోసం జిల్లా పౌర సరఫరాల కార్యాలయాన్ని సంప్రదించాలని అధికారులు సూచించారు.

## తొత్తని శ్రీనాథ్ జ్ఞాపకార్థం మజీద్ లలో పండ్లు పంపిణీ చేసిన తల్లిదండ్రులుగోపాల్ శివలీల



**కల్వకుర్తి.మార్చ్16. మన వార్తా ప్రతినిధి** కల్వకుర్తి పట్టణంలోని తొత్తాని గోపాల్ వైఫ్ ఆఫ్ శివలీల దంపతుల కుమారుడు తొత్తని శ్రీనాథ్ జ్ఞాపకార్థం ఈరోజు అనగా 16.03.2026 సోమవారం రోజు ముస్లింల షబ్బే ఖదర్ పండుగ దినమున కల్వకుర్తి పట్టణంలోని మజీద్ లలో ఎంతో పవిత్రంగాఉపవాసాలు దీక్షలు ఉంటున్న ముస్లిం సోదరులకు పండ్ల పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగాతొత్తని గోపాల్ వైఫ్ ఆఫ్ శివలిల మాట్లాడుతూతొత్తని శివ ప్రసాద్.శ్రీనాథ్ ఇద్దరు కొడుకులని చిన్న కొడుకు అయినా శ్రీనాథ్ రోడ్డు ప్రమాదంలో చనిపోవడం జరిగిందని ఆయన జ్ఞాపకార్థం ముస్లింలలో అతిపెద్ద పండుగ రంజాన్ అందులోషబ్బే ఖాదర్ పండగ రోజు ఉపవాస దీక్షలో ఉన్న ముస్లిం సోదరులకు కల్వకుర్తి మజీద్ లలో పండ్ల పంపిణీ చేయడం జరిగిందని ఆ అల్లా దయవల్ల తమ కుమారుడు కీర్తిశేషులు తొత్తాని శ్రీనాథ్ ఆత్మకు శాంతి చేకూరాలని వారు కోరారు.

## మా లారీ డ్రైవర్ల వెలుపర్ల యజమానుల పొట్టలపై కొట్టకండి అయ్యా



**ములుగు జిల్లా మార్చ16 మన వార్త ప్రతినిధి**ములుగు జిల్లా ఐకేపీ ట్రాన్స్ పోర్ట్( రవాణా ) ములుగు జిల్లా లారీ ఓనర్స్ వారి మే నిర్వహించినాము. కావునా మా లారీ ఓనర్స్ అసోసియేషన్ కు సంబందించిన 500కుటుంబాలు లారీ ఓనర్స్ &డ్రైవర్స్ లబ్ది పొందినారు. దీనిని చూసి సహించని కాంట్రాక్టర్స్ కుమ్మకై ములుగు జిల్లా సివిల్ సప్లై ట్రాన్స్ పోర్ట్ టెండర్ దక్కించుకోవాలని మా అసోసియేషన్ పై పోటీగా టెండర్ వేసినారు. ఈ టెండర్స్ ప్రైవేట్ వారికీ దక్కినచో ములుగు జిల్లా లారీ ఓనర్స్ &డ్రైవర్స్ కి జీవనోపాధి కోల్పోతారు కావున ఈ టెండర్స్ మా అసోసియేషన్ కే వచ్చే విధముగా చూడాలని ములుగు జిల్లా కలెక్టర్ గారికి కోరుచున్నాము

## జీవన్ రెడ్డిని కలిసిన జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు



**శంకరపట్నం:మార్చి16(మనవార్త ప్రతినిధి)**జగిత్యాల నియోజకవర్గంలో చోటు చేసుకుంటున్న రాజకీయ పరిణామాలపై అసంతృప్తితో ఉన్న ఎమ్మెల్సీ తాడిపర్తి జీవన్ రెడ్డి ని కరీంనగర్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్న రెడ్డి-వెంకట్రాంరెడ్డి దంపతులు జగిత్యాల జిల్లా ఇందిరాభవన్ లో సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ నేపథ్యంలో మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆయనను పార్టీలోనే కొనసాగాలని కోరారు.ఈ సమావేశం సందర్భంగా పార్టీలో జీవన్ రెడ్డికి జరుగుతున్న అన్యాయంపై చర్చ జరుగుతున్నప్పుడు ఒక మహిళ నేత భావోద్వేగానికి గురై కన్నీరు పెట్టుకున్నట్లు సమాచారం.దీనిపై ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పార్టీ మారబోనని అవసరమైతే ఎమ్మెల్సీకి రాజీనామా చేస్తానని స్పష్టం చేసినట్టు తెలుస్తోంది.

## బడ్జెట్ సమావేశాలలో గిరిజన భరోసా కింద ప్రతి గిరిజన కుటుంబానికి 12 లక్షల సహాయాన్ని అమలుపరచాలి


**-కడ్తాల్ మాజీ జెడ్పిటిసి లంబాడిహక్కులపోరాటసమితిరాష్ట్రఉపాధ్యక్షులు జర్పుల దశరత్ నాయక్....**

**-ప్రభుత్వానికి డిమాండ్...**




**కల్వకుర్తి.మార్చి16 మన వార్తా ప్రతినిధి** కడ్తాల్ మండల కేంద్రంలో మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ మాట్లాడుతూ గత 2024 చేవెళ్ల ఎన్నికలలో రేవంత్ రెడ్డి ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ హామీని ప్రకటించి రేవంత్ సర్కార్ విఫలమైందని ఏ ఒక్క హామీ అమలు చేయలేదని ఇప్పటికీ రెండున్నర సంవత్సరాలలో గిరిజనులకు ఎలాంటి న్యాయం జరగలేదని ఇప్పటికైనా అసెంబ్లీ సమావేశంలో ప్రత్యేకంగా బడ్జెట్ కేటాయింపులో గిరిజనులకు ప్రత్యేక నిధులు కేటాయించాలని వారు కోరారు అదేవిధంగా గిరిజన గ్రామ పంచాయతీలను రెవెన్యూగ్రామపంచాయతీలుగాగుర్తించి న్యాయం చేసి తండాల అభివృద్ధి కి పాటుపడాలని కోరారు కోరారు గత కెసిఆర్ ప్రభుత్వంలో గిరిజన తండాలనుగ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసి ఆరు శాతం ఉన్న రిజర్వేషన్ను 10 శాతానికి పెంచి హైదరాబాద్ బంజారాహిల్స్ లో నడిబొడ్డులో సేవాలాల్ భవనాన్ని నిర్మించి సేవాలాల్ మహారాజ్ జయంతిని అధికారికంగా ప్రకటించి అదేవిధంగా కల్వకుర్తి నియోజకవర్గం అమంగల్ లో సేవాలాల్ భవనాన్ని నిర్మించి లంబాడీలను ప్రత్యేకంగా గుర్తించడం జరిగిందని అదే మాదిరిగా కెసిఆర్ ప్రభుత్వంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు గిరిజనులను పి అందించడం జరిగింది అదే మాదిరిగా రేవంత్ ప్రభుత్వము నడవకపోతే తగిన బుద్ధి చెప్పవలసి వస్తుందని రాబోవు ఎన్నికల్లో గిరిజనుల సత్తా చూడవలసి వస్తుందని హెచ్చరించారు కల్వకుర్తి శాసనసభ్యులు అసెంబ్లీ సమావేశంలో గిరిజనుల సమస్యపై మాట్లాడవలసిన అవసరం ఉందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కుల గురువు బుజ్జు మహారాజ్ సర్పంచులు సేవ్య నాయక్ రామ్ చందర్ నాయక్ ప్రియా రమేష్ చిట్టి రమేష్ నాయక్ శీను నాయక్ లక్ష్మి భాష శ్రీధర్ నాయక్ నీలావతి లోకేష్ నాయక్ మాజీ ఎంపీపీ సువాలి పంతు నాయక్ మాజీ సర్పంచులు తులసి రామ్ నాయక్ హరి చంద్ నాయక్ శ్వేత భూనాథ్ మాజీ ఉపసర్పంచ్ శారద పాండు నాయకులు శీను నాయక్ రవి నాయక్ భీమన్ నాయక్ పత్తి నాయక్ బాబు నాయక్ సేవ్య నాయక్ జైపాల్ నాయక్ సోమ్లా నాయక్ గోపాల్ నాయక్ మల్లేష్ నాయక్ టిక్ లాల్ నాయక్ పవన్ నాయక్ మోహన్ నాయక్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్రస్థాయి బాస్కెట్ బాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థిని



**జగిత్యాల, మార్చ్ 16,మన వార్త.**జగిత్యాల జిల్లా ధరూర్ గ్రామ మౌంట్ కార్మెల్ పాఠశాల విద్యార్థిని జి. శివాని రాష్ట్రస్థాయి జూనియర్ బాస్కెట్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ జ్యోతిస్ మరియా తెలిపారు. కాగా, ఈనెల 20 నుంచి 22 వరకు వాక్సిన్ యూనివర్సిటీలో జరిగే ఈ పోటీల్లో విద్యార్థిని పాల్గొననుంది. ఈ సందర్భంగా విద్యార్థిని ప్రిన్సిపాల్ తో పాటు, ఉపాధ్యాయులు రెజీనా, లిల్లీ, రాణి, మంగ, విజ్ఞాన్, సమంత, హరీష్ తదితరులు అభినందించారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలపై మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు సమీక్ష

**-పేదల సొంతింటి కల సాకారం కావాలి అధికారులకు పుల్కం రాజు ఆదేశాలు...**

**-త్వరితగతిన ఇందిరమ్మ గృహాల పూర్తి: వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో అధికారులతో భేటీ....**

**వేములవాడ మార్చి 16 (మన వార్త )**వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో ఇందిరమ్మ గృహాల పురోగతిపై సోమవారం మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మరియు కమిషనర్ సంపత్ కుమార్ వార్డు అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ



సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, నిరుపేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ గృహాల నిర్మాణాలను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఒక గూడు అనేది పేద కుటుంబానికి ఇచ్చే అతిపెద్ద సామాజిక భరోసా అని, ఈ పథకం ద్వారా లబ్ధిదారులు ఆత్మగౌరవంతో జీవించే అవకాశం కలుగుతుందని ఆయన పేర్కొన్నారు. లబ్ధిదారులకు ప్రభుత్వం అందించే నిధులు సకాలంలో అందేలా చూడాలని, నిర్మాణ దశల్లో వారికి అవసరమైన సాంకేతిక సలహాలు అందిస్తూ పనులు వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. క్షేత్రస్థాయిలో ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇల్లు అందేలా చూడటమే మన లక్ష్యమని పుల్కం రాజు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, వార్డు ఆఫీసర్లు పాల్గొన్నారు.

## వేములవాడలో అమరజీవికి ఘన నివాళి: పాల్గొన్న మాజీ సెస్ చైర్మన్ అల్లాడి రమేష్



**-పొట్టి శ్రీరాములు త్యాగం చిరస్మరణీయం: అల్లాడి రమేష్...**

**వేములవాడ మార్చి 16 (మన వార్త )**వేములవాడ పట్టణంలో అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిరిసిల్ల మాజీ సెస్ చైర్మన్ అల్లాడి రమేష్ హాజరై, పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారత స్వాతంత్ర సమరయోధుడిగా క్విట్ ఇండియా, ఉప్పు సత్యాగ్రహం వంటి ఉద్యమాల్లో పాల్గొన్న మహనీయుడు పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. తెలుగు భాష మాట్లాడే వారందరికీ ఒకే రాష్ట్రం ఉండాలనే ఆకాంక్షతో 58 రోజుల పాటు ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి అశువులు బాసిన ఆయన త్యాగం మరువలేనిదని పేర్కొన్నారు. భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు ప్రాణత్యాగం చేసిన అమరజీవి ఆశయాలను స్మరించుకోవడం మనందరి బాధ్యత అని రమేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు మరియు స్థానికులు పాల్గొన్నారు.

## ఇళ్ళందకుంట దేవాలయ హుండీ లెక్కింపు..



**ఇళ్ళందకుంట,మార్చి 16( మన వార్త ప్రతినిధి):**అపర భద్రాద్రి గా పేరుగాంచిన కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ నియోజకవర్గ పరిధిలోని ఇళ్ళందకుంట దేవాలయ హుండీని కరీంనగర్ డివిజన్ దేవాదాయ ధర్మాదాయ శాఖ సత్యనారాయణ పర్యవేక్షణలో ఆలయ కార్యనిర్వహణాధికారి సుధాకర్, రెనో రేషన్ చైర్మన్ ఇంగిలే రామారావు,కమిటీ ఆధ్వర్యంలో ఆరు నెలల 10 రోజులకు గాను హుండీని సోమవారం లెక్కించారు.3 లక్ష 85 వేల 202 నగదు భక్తులు హుండీలో వేసినట్లు కమిటీ తెలిపారు. ఈ కార్యక్రమములో ఆలయ అర్చకులు శేషం వంశిదరా చారి,మడికొండ నవీన్ శర్మ,మల్లారెడ్డి,సురేందర్ రావు,ప్రవీణ్,రమేష్,రాజేందర్, మడిపెల్లి వాలంటీర్లు, శ్రీ రాజరాజేశ్వరి సేవా సభ్యులు,ధర్మకర్తలు పరమేశ్వర్, రామ్ రెడ్డి, నగేష్,గోపాల్ రెడ్డి ,కిషన్ రెడ్డి, మధుకర్ రెడ్డి,నారాయణ రెడ్డి,ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# లెదర్ పార్క్ సందర్శన..



**జమ్మికుంట, మార్చి 16( మన వార్త ప్రతినిధి):**జమ్మికుంట లెదర్ పార్కును లీడ్ క్యాప్ ఎండి తాళ్లపల్లి ప్రశాంత్ కుమార్ మరియు మేనేజర్ యాదయ్య, చర్మకారుల రాష్ట్ర అధ్యక్షుడు మోత స్వామి సందర్శించారు. తెలంగాణ లెదర్ పార్క్ నూతన ఎండిగా బాధ్యతలు స్వీకరించిన తరువాత పార్కుల సందర్శన లో భాగంగా మొదటిసారిగా జమ్మికుంట లెదర్ పార్క్ ను సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా రాష్ట్రచర్మకారుల సంఘం అధ్యక్షుడు మోత స్వామి ఎండి తో. లెదర్ పార్క్ పుర ప్రారంభం చేయాలని చర్మకారులకు నివాస స్థలము కల్పించి చర్మకారులను ఆదుకోవాలని ఎండిని కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఉపాధ్యక్షుడు మార పెల్లి పోశెట్టి, వంతడుపుల కొమరయ్య, మారుమూల లక్ష్మణ్, పట్టణ ప్రధాన కార్యదర్శి సముద్రాల రవి, రాజయ్య, సాంబయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు మరియు మేకల రవి కిరణ్, రాజేందర్, రాజు, రవి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# నల్లా నీటిని వృథా చేయకుండా చూడాలి..



**-చైర్మెన్ ప్రశాంత్ కుమార్...**

**జమ్మికుంట, మార్చి 16( మన వార్త ప్రతినిధి):**నల్లా నీటిని వృథా చేయకుండా చూడాలని మున్సిపల్ చైర్మెన్ ప్రజలకు తెలిపారు. జమ్మికుంట మున్సిపల్ కార్యాలయంలో వార్డు ఆఫీసర్స్ మరియు వాటర్ సప్లయ్ సిబ్బందితో సోమవారం మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న వేసవి కాలం దృశ్య పట్టణ ప్రజలకు నీటి సరఫరా విషయంలో ఎలాంటి నీటి ఎద్దడి లేకుండా ఉండాలంటే 30వార్డులలో చాలా వరకు నల్ల నీరు వృధాగా పోతున్నాయి, కావునా ప్రతి ఇంటికి వెళ్లి ఆ ఇంటికి వెళ్లి నీరు వృధాగా పోకుండా డమ్మీలు బిగించుకోవాలని వారికి తెలపాలని సూచించారు. అలాగే అన్ని కాలి ప్లాట్లలో నల్ల కలెక్షన్ ఉన్నవి ఆనల్ల నీరు వృధాగా పోతుంది, వాటిని గుర్తించి డమ్మీలు బిగించాలని తెలిపారు. కొత్తపల్లి,ధర్మారం, రామన్నపల్లి మరియు ఆబాది జమ్మికుంటలో కూడా నీటి ఎద్దడి లేకుండా చూడాలని తెలిపారు. పట్టణ ప్రజలకు, గృహ యజమానులకు,పురప్రముకులకు,వర్తక వ్యాపారవేత్తలకు పట్టణ ప్రజలకు నీటి సరఫరా విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండాలంటే నీటిని వృధా కాకుండా నల్లాలకు డమ్మీలు బిగించి మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ జి రాజిరెడ్డి, ఏఈ వికాస్,30వార్డుల వార్డు ఆఫీసర్లు, వాటర్ సప్లయ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మజీదుకు మైక్ సెట్ అందజేత..



**జమ్మికుంట, మార్చి 16( మన వార్త ప్రతినిధి):**జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని దారు సలాం మసీదులో ముస్లిం పెద్దలకు నూతన మైక్ సెట్ శ్రీపతి స్వర్ణలత నరేష్ కౌన్సిలర్ అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు సోదరీమణులు పవిత్రమైన ఉపదీక్షలు ఉ ంటారు అని తెలిపారు. మా హౌసింగ్ బోర్డ్ కాలనీలో కులమతాలకు అతీతంగా అందరం కలిసి మెలిసి పండుగలు చేసుకుంటాం దారు సలాం మజీద్ లో ఏమైనా కోరికలు కోరుకుంటే వెంటనే జరుగుతాయని ఒక నమ్మకం అని చెప్పారు. అనంతరం మజీద్ పెద్దలు స్వర్ణలత నరేష్ కౌన్సిలర్ ను శాలువాలతో సత్కరించారు. 6వ వార్డ్ హౌసింగ్ బోర్డ్ కాలనీ కాల్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో పెరగనున్న వాటర్ బాటిల్ ధరలు



**హైదరాబాద్,**ఇరాన్ ఇజ్రాయెల్ మధ్య కొనసాగుతున్న యుద్ధ ప్రభావం ప్రపంచవ్యాప్తంగా ధరల పెరుగుదలకు దారితీస్తోంది. ఇప్పటికే గ్యాస్, వంట నూనె ధరలు పెరిగిన నేపథ్యంలో త్వరలో ప్యాకేజ్డ్ తాగునీటి బాటిళ్ల ధరలు కూడా పెరిగే అవకాశముందని వ్యాపార వర్గాలు చెబుతున్నాయి. ముడి చమురు ధరలు పెరగడంతో ప్లాస్టిక్ తయారీలో ఉపయోగించే పాలిమర్ ధరలు భారీగా పెరగడం ఇందుకు ప్రధాన కారణంగా పేర్కొంటున్నారు. ముడి చమురు ఉత్పత్తి తగ్గడం, రవాణాలో అంతరాయం ఏర్పడటం వల్ల పాలిమర్ ధరలు ఒక్కసారిగా పెరిగాయి. గతంలో కిలోకు రూ. 110 నుంచి రూ. 120 మధ్య లభించిన పాలిమర్ ఇప్పుడు సుమారు రూ. 170 వరకు చేరిందని పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి. దీంతో ప్లాస్టిక్ బాటిళ్ల తయారీ ఖర్చు గణనీయంగా పెరిగింది. వేసవి కాలం కావడంతో తాగునీటి బాటిళ్లకు డిమాండ్ ఎక్కువగా ఉండటంతో ధరలు పెరిగితే వినియోగదారులపై మరింత భారం పడే అవకాశం ఉంది. ఇక బాటిల్ క్యాప్‌లు, కార్డ్‌బోర్డ్ పెట్టెలు, లేబుళ్ల టేపులు వంటి అనుబంధ వస్తువుల ధరలు కూడా పెరిగాయి. గతంలో ఒక క్యాప్ ధర రూ. 0.20 ఉండగా ప్రస్తుతం అది రూ. 0.45 వరకు పెరిగింది. ఈ కారణాలతో ప్యాకేజ్డ్ తాగునీటి బాటిళ్ల తయారీ వ్యయం భారీగా పెరిగింది. ప్రస్తుతం మార్కెట్లో లీటర్ బాటిల్ ధర సుమారు రూ. 20గా ఉండగా, త్వరలో మరింత పెరిగే అవకాశం ఉందని పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి. దేశంలో ప్లాస్టిక్ ఉత్పత్తి ఎక్కువగా గుజరాత్ రాష్ట్రంలో జరుగుతోంది. అక్కడ వేలాది చిన్న పరిశ్రమలు పాలిమర్ ధరల పెరుగుదలతో ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి. యుద్ధ పరిస్థితులు కొనసాగితే తాగునీటి బాటిళ్లతో పాటు మరికొన్ని వినియోగ వస్తువుల ధరలు కూడా పెరిగే అవకాశముందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# ఏప్రిల్ 1 నుంచి కొత్త ఆదాయపు పన్ను నిబంధనలు




**హైదరాబాద్,** కొత్త ఆర్థిక సంవత్సరం ప్రారంభం కానున్న నేపథ్యంలో ఏప్రిల్ 1 నుంచి దేశంలో కొత్త ఆదాయపు పన్ను నిబంధనలు అమల్లోకి రానున్నాయి. ఇటీవల కేంద్ర బడ్జెట్‌లో ప్రకటించిన పలు మార్పులు ఈ ఆర్థిక సంవత్సరంతో అమలు కానున్నాయి. పన్ను చెల్లింపులను సులభతరం చేయడం, వ్యవస్థను మరింత పారదర్శకంగా చేయడం లక్ష్యంగా ఈ మార్పులను ప్రభుత్వం తీసుకొచ్చింది. కొత్త ఆదాయపు పన్ను చట్టం 2025 ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి రానుంది. ప్రస్తుతం అమల్లో ఉన్న 1961 ఆదాయపు పన్ను చట్టానికి బదులుగా ఈ కొత్త చట్టం అమలులోకి వస్తుంది. కొత్త చట్టం ద్వారా పన్ను రిటర్నులు దాఖలు చేసే విధానం సులభతరం చేయబడుతుంది. పేపర్‌లెస్ విధానాన్ని సాధారణ ప్రజలకు అర్థమయ్యేలా రూపొందించారు. ఆడిట్ అవసరం లేని పన్ను చెల్లింపుదారులకు రిటర్నులు దాఖలు చేసే గడువును పొడిగించారు. ఐటీఆర్ 3, ఐటీఆర్ 4 దాఖలు చేసేందుకు ఆగస్టు 31 వరకు గడువు ఇచ్చారు. అలాగే ఐటీఆర్ 1, ఐటీఆర్ 2 రిటర్నులు దాఖలు చేయడానికి జూలై 31 వరకు సమయం ఉ ంటుంది. పన్ను వసూలు విధానంలో కూడా మార్పులు చేశారు. కొన్ని వస్తువులపై టీసీఎస్ రేట్లను సవరించారు. ఆల్కహాలిక్ పానీయాలపై టీసీఎస్ రేటును 1 శాతం నుంచి 2 శాతానికి పెంచారు. స్క్రాప్, ఖనిజాల అమ్మకాలపై కూడా 1 శాతం నుంచి 2 శాతానికి పెంపు చేశారు. మరోవైపు విదేశీ టూర్ ప్యాకేజీలు, విద్య మరియు వైద్య చికిత్స కోసం విదేశాలకు పంపే డబ్బుపై టీసీఎస్ రేటును 5 శాతం నుంచి 2 శాతానికి తగ్గించారు. స్టాక్ మార్కెట్ లావాదేవీలపై కూడా మార్పులు చేశారు. ఫ్యూచర్స్, ఆప్షన్స్ ట్రేడింగ్‌పై సెక్యూరిటీ లావాదేవీల పన్ను పెంచారు. అలాగే డివిడెండ్ ఆదాయంపై ఇప్పటివరకు అనుమతించిన వడ్డీ వ్యయాల తగ్గింపును రద్దు చేశారు. ఇకపై డివిడెండ్ ఆదాయం పూర్తిగా వర్తించే పన్ను శ్రేణి ప్రకారం పన్ను విధించబడుతుంది. ఈ మార్పులు దేశంలోని పన్ను చెల్లింపుదారులపై ప్రభావం చూపనున్నాయి.

# బ్యాంకుల్లో మూలుగుతున్న రూ.74,580 కోట్లు




**న్యూఢిల్లీ,** దేశంలోని బ్యాంకులు మరియు ఆర్థిక సంస్థల్లో వేల కోట్ల రూపాయలు క్లెయిమ్ చేయకుండా పేరుకుపోయినట్లు సమాచారం. పది సంవత్సరాలకు పైగా నిర్వహించని బ్యాంక్ ఖాతాలు లేదా మెచ్యూరిటీ తర్వాత కూడా తీసుకోని డిపాజిట్లను 'క్లెయిమ్ చేయని డిపాజిట్లు'గా పరిగణిస్తారు. రిజర్వ్ బ్యాంక్ నిబంధనల ప్రకారం ఇటువంటి నిధులను డిపాజిటర్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్‌నెస్ నిధికి బదిలీ చేస్తారు. లోక్‌సభలో కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ వెల్లడించిన వివరాల ప్రకారం 2024 మార్చి 31 నాటికి దేశంలోని బ్యాంకుల్లో క్లెయిమ్ చేయని డిపాజిట్లు సుమారు రూ. 60,610 కోట్లు ఉన్నాయి. అయితే కేవలం ఒకే ఏడాదిలో ఈ మొత్తం గణనీయంగా పెరిగి 2025 మార్చి 31 నాటికి రూ. 74,580 కోట్లకు చేరింది. అంటే ఒక్క ఏడాదిలోనే వేల కోట్ల రూపాయలు అదనంగా పేరుకుపోయాయి. ఈ క్లెయిమ్ చేయని డిపాజిట్లలో ఎక్కువ భాగం ప్రభుత్వ రంగ బ్యాంకుల వద్దనే ఉన్నట్లు గణాంకాలు సూచిస్తున్నాయి. 2024లో ఈ డిపాజిట్లలో ప్రభుత్వ రంగ బ్యాంకుల వాటా సుమారు 74 శాతం ఉండగా, 2025లో కూడా దాదాపు అదే స్థాయిలో కొనసాగింది. క్లెయిమ్ చేయని నిధులను అసలు యజమానులకు తిరిగి అందించేందుకు ప్రభుత్వం మరియు రిజర్వ్ బ్యాంక్ పలు చర్యలు చేపట్టాయి. ప్రజలు తమ లేదా కుటుంబ సభ్యుల పేర్లపై ఉన్న పాత ఖాతాలు, డిపాజిట్ల వివరాలను తెలుసుకునేందుకు ప్రత్యేక ఆన్‌లైన్ వేదికను కూడా ప్రారంభించారు. ఇందులో వివరాలు నమోదు చేసి సంబంధిత బ్యాంకులో అవసరమైన పత్రాలు సమర్పిస్తే డబ్బును తిరిగి పొందే అవకాశం ఉంటుంది. భవిష్యత్తులో ఈ సమస్య తగ్గించేందుకు నామినీ నిబంధనల్లో కూడా మార్పులు చేశారు. బ్యాంక్ ఖాతాలకు ఒకరి బదులుగా నలుగురు నామినీలను నమోదు చేసుకునే అవకాశం కల్పించారు. దీంతో క్లెయిమ్ చేయని డిపాజిట్ల సమస్య తగ్గుతుందని అధికారులు భావిస్తున్నారు.

# శర్వానంద్ శ్రీను వైట్ల క్రేజీ కాంబో

## 'జార్జ్ కృష్ణ' టైటిల్‌పై చర్చ



**హైదరాబాద్,** టాలీవుడ్‌లో ప్రతిభావంతమైన హీరోగా గుర్తింపు పొందిన శర్వానంద్ ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా ఉన్నాడు. ఇటీవల విడుదలైన 'నారీ నారీ నడుమ మురారి' సినిమాతో మంచి విజయాన్ని అందుకున్న ఆయన, ఇప్పుడు కొత్త ప్రాజెక్టులతో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతున్నాడు. ప్రస్తుతం ఆయన చేతిలో 'బైకర్', 'భోగి' వంటి చిత్రాలు ఉన్నాయి ఈ నేపథ్యంలో శర్వానంద్ మరో క్రేజీ కాంబినేషన్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు టాలీవుడ్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. కమర్షియల్ కామెడీ చిత్రాలకు ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు శ్రీను వైట్లతో ఆయన కొత్త సినిమా చేయనున్నట్లు సమాచారం. ఇటీవల శ్రీను వైట్ల చెప్పిన కథ శర్వానంద్‌కు నచ్చడంతో వెంటనే ఈ ప్రాజెక్ట్‌కు అంగీకరించినట్లు తెలుస్తోంది. ఈ సినిమాకు 'జార్జ్ కృష్ణ' అనే టైటిల్ పరిశీలిస్తున్నట్లు ఫిల్మ్ నగర్ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. శ్రీను వైట్ల సినిమాలకు ప్రత్యేకమైన కామెడీ శైలి ఉండే విషయం తెలిసిందే. ఈ చిత్రంలో కూడా మాస్ ఎలిమెంట్స్‌తో పాటు ఫుల్ లెంగ్త్ కామెడీ ట్రాక్ ఉండనుందని సమాచారం. శర్వానంద్ టైమింగ్‌కు శ్రీను వైట్ల మార్క్ కామెడీ కలిస్తే ప్రేక్షకులకు నవ్వుల విందు ఖాయమని సినీ వర్గాలు భావిస్తున్నాయి. ప్రస్తుతం శర్వానంద్ తన చేతిలో ఉన్న చిత్రాల షూటింగ్ పూర్తి చేసే పనిలో ఉన్నాడు. అవి ముగిసిన తర్వాత ఈ కొత్త ప్రాజెక్ట్ ప్రారంభం అయ్యే అవకాశం ఉంది. త్వరలోనే చిత్రానికి సంబంధించిన అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉందని సమాచారం. దర్శకుడు శ్రీను వైట్ల కూడా బలమైన కమ్‌బ్యాక్ కోసం ఎదురుచూస్తుండటంతో ఈ ప్రాజెక్ట్‌పై పరిశ్రమలో ఆసక్తి నెలకొంది.

## మళ్లీ 'తొలిప్రేమ' రోజుల్లోకి 'ఉస్తాద్ భగత్ సింగ్'లో సర్‌ప్రైజ్ ప్లాన్







**హైదరాబాద్,** పవన్ కళ్యాణ్ కెరీర్‌లో ఎప్పటికీ గుర్తుండిపోయే చిత్రాల్లో 'తొలిప్రేమ' ఒకటి. ఆ సినిమాలోని పాటలు, సన్నివేశాలు ఇప్పటికీ ప్రేక్షకులను ఆకట్టుకుంటూనే ఉన్నాయి. ఇప్పుడు అదే జ్ఞాపకాలను మళ్లీ తెరపైకి తీసుకురావాలని 'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్రబృందం సర్‌ప్రైజ్ ప్లాన్ చేసినట్లు సమాచారం. మార్చి 19న ఉగాది కానుకగా విడుదల కానున్న 'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్రంలో 'తొలిప్రేమ'లోని ప్రసిద్ధ 'ఈ మనసే' పాటను మళ్లీ సృష్టించినట్లు తెలుస్తోంది. ఈ పాటను పవన్ కళ్యాణ్, శ్రీలీలపై చిత్రీకరించనున్నట్లు సమాచారం. ఈ వార్తతో అభిమానుల్లో ఉత్సాహం మరింత పెరిగింది. మాస్ పాత్రలో కనిపించబోయే పవన్ కళ్యాణ్, అదే సినిమాలో లవర్‌బాయ్‌గా ఎలా కనిపిస్తాడో చూడాలని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. మరోవైపు ఈ పాటలో శ్రీలీల నటన కూడా ప్రేక్షకులను ఆకట్టుకుంటుందా అనే చర్చలు సాగుతున్నాయి.. శ్రీమైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో రాశి ఖన్నా కీలక పాత్రలో నటిస్తోంది. ప్రతినాయకుడిగా పార్థిబన్ నటిస్తుండగా, గౌతమి, కె.ఎస్. రవికుమార్ ఇతర ముఖ్య పాత్రల్లో కనిపించనున్నారు. దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రానికి నేపథ్య సంగీతాన్ని ఎస్. థమన్ సమకూరుస్తున్నారు. ఉగాది సందర్భంగా విడుదల కానున్న ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి.

## అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన సర్ఫరాజ్ అహ్మద్



**కరాచీ,** పాకిస్థాన్ క్రికెట్ చరిత్రలో అత్యంత విజయవంతమైన కెప్టెన్లలో ఒకరిగా గుర్తింపు పొందిన సర్ఫరాజ్ అహ్మద్ అంతర్జాతీయ క్రికెట్‌లోని అన్ని ఫార్మాట్లకు వీడ్కోలు ప్రకటించారు. 2007లో అంతర్జాతీయ క్రికెట్‌లోకి అడుగుపెట్టిన ఆయన దాదాపు పదహారేళ్ల పాటు పాకిస్థాన్ జట్టుకు సేవలందించారు. సర్ఫరాజ్ అహ్మద్ కెరీర్‌లో రెండు ముఖ్యమైన విజయాలు ప్రత్యేకంగా నిలిచాయి. 2006లో జరిగిన అండర్-19 ప్రపంచకప్‌లో పాకిస్థాన్ యువజట్టును ముందుండి నడిపించి విజేతగా నిలిపారు. అనంతరం 2017లో జరిగిన ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీలో పాకిస్థాన్ జట్టును చారిత్రక విజయానికి నడిపించారు. ఫైనల్లో భారత్‌పై విజయం సాధించి ట్రోఫీని అందించడం ద్వారా దేశానికి గొప్ప ఘనతను తీసుకువచ్చారు. పాకిస్థాన్‌కు ప్రాతినిధ్యం వహించడం తన జీవితంలో అత్యంత గౌరవంగా భావిస్తున్నానని ఆయన పేర్కొన్నారు. కెప్టెన్‌గా ఇరవై ఓవర్ల ఫార్మాట్‌లో సర్ఫరాజ్ అహ్మద్ అద్భుతమైన రికార్డులు నెలకొల్పారు. ఆయన నాయకత్వంలో పాకిస్థాన్ జట్టు వరుసగా పదకొండు ఇరవై ఓవర్ల సిరీస్‌లు గెలిచి ప్రపంచ రికార్డు సృష్టించింది. మొత్తం 37 ఇరవై ఓవర్ల మ్యాచ్‌ల్లో 29 విజయాలు సాధించి జట్టును ప్రపంచ నంబర్ ఒకటి స్థానానికి చేర్చారు. అంతర్జాతీయ క్రికెట్‌లో ఆయన మొత్తం 100 మ్యాచ్‌ల్లో కెప్టెన్‌గా వ్యవహరించారు. టెస్టు క్రికెట్‌లో 54 మ్యాచ్‌లు ఆడి 3031 పరుగులు సాధించారు. అందులో నాలుగు శతకాలు ఉన్నాయి. వన్డేల్లో 117 మ్యాచ్‌ల్లో 2315 పరుగులు నమోదు చేశారు. వికెట్ కీపర్‌గా మూడు ఫార్మాట్లు కలిపి 315 క్యాచ్‌లు, 56 స్టంపింగ్స్ చేశారు. 2022లో న్యూజిలాండ్‌తో కరాచీలో జరిగిన టెస్టు మ్యాచ్‌లో చేసిన 118 పరుగుల శతకం ఆయన కెరీర్‌లో అత్యుత్తమ ఇన్నింగ్స్‌గా గుర్తింపు పొందింది. 2019లో కెప్టెన్సీ కోల్పోయిన తరువాత కూడా జట్టులో స్థానం కోసం సర్ఫరాజ్ అహ్మద్ పోరాటం కొనసాగించారు. ఆయన చివరి అంతర్జాతీయ మ్యాచ్‌ను 2023 డిసెంబర్‌లో ఆస్ట్రేలియాతో జరిగిన పెర్త్ టెస్టులో ఆడారు. ప్రస్తుతం పాకిస్థాన్ పురుషుల క్రికెట్ జట్టు ఎంపిక కమిటీలో సభ్యుడిగా కొత్త బాధ్యతలు స్వీకరించారు. తన కెప్టెన్సీ కాలంలో బాబర్ ఆజం, షాహీన్ అఫ్రిది వంటి ఆటగాళ్లను ప్రోత్సహించడం గర్వంగా ఉందని ఆయన తెలిపారు.

# ప్రపంచకప్ నుంచి

## తప్పుకునే ప్రసక్తే లేదు ఇరాన్ స్పష్టం



**టెహ్రాన్,** 2026లో జరగనున్న ప్రపంచకప్ ఫుట్‌బాల్ టోర్నమెంట్ నుంచి ఇరాన్ జాతీయ జట్టు తప్పుకోబోతుందన్న వార్తలకు ఆసియా ఫుట్‌బాల్ సమాఖ్య స్పష్టత ఇచ్చింది. ఈ విషయంపై ఇరాన్ నుంచి తమకు ఎలాంటి అధికారిక సమాచారం అందలేదని పేర్కొంది. అమెరికా, కెనడా, మెక్సికో దేశాల్లో నిర్వహించనున్న ఈ మెగా టోర్నమెంట్‌కు ఇరాన్ జట్టు ఇప్పటికే అర్హత సాధించింది. టెహ్రాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ వైమానిక దాడులు జరిగిన తర్వాత ఈ ఊహాగానాలు ప్రారంభమయ్యాయి. ఆ దాడుల్లో ఇరాన్ అత్యున్నత నాయకుడు మరణించారనే వార్తలు రావడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఈ నేపథ్యంలో ప్రపంచకప్‌లో పాల్గొనడం కష్టమవుతుందని ఇరాన్ క్రీడాశాఖ మంత్రి వ్యాఖ్యానించడంతో చర్చలు మరింత ముదిరాయి. ఈ విషయంపై స్పందించిన ఆసియా ఫుట్‌బాల్ సమాఖ్య ప్రధాన కార్యదర్శి విండ్సర్ జాన్, ప్రస్తుతం భావోద్వేగపూరిత పరిస్థితులు నెలకొన్నాయని తెలిపారు. అయితే టోర్నమెంట్‌లో పాల్గొనాలా వద్దా అనే నిర్ణయం పూర్తిగా ఇరాన్ ఫుట్‌బాల్ సమాఖ్యదేనని చెప్పారు. ఇప్పటివరకు అందిన సమాచారం ప్రకారం వారు ప్రపంచకప్‌లో పాల్గొంటారని తెలిపారని ఆయన వెల్లడించారు. సమస్యలు పరిష్కరించుకుని టోర్నీలో పాల్గొంటారని ఆశిస్తున్నామని పేర్కొన్నారు. మరోవైపు ఈ ప్రచారాన్ని ఇరాన్ జాతీయ ఫుట్‌బాల్ జట్టు తీవ్రంగా ఖండించింది. ప్రపంచకప్‌లో పాల్గొనకుండా తమను ఎవరూ అడ్డుకోలేరని స్పష్టం చేసింది. ప్రపంచకప్ అనేది అంతర్జాతీయ ఫుట్‌బాల్ సమాఖ్య నిర్వహించే టోర్నమెంట్ అని, దీనిపై ఏ దేశానికీ నిర్ణయం తీసుకునే అధికారం లేదని పేర్కొంది. ఇరాన్ అధికారికంగా టోర్నమెంట్ నుంచి తప్పుకుంటే ఆధునిక కాలంలో అలాంటి ఘటన జరగడం ఇదే మొదటిసారి అవుతుందని క్రీడా వర్గాలు పేర్కొంటున్నాయి. అయితే ప్రస్తుతం అందుతున్న సమాచారం ప్రకారం ఇరాన్ జట్టు ప్రపంచకప్‌లో పాల్గొనే అవకాశాలే ఎక్కువగా కనిపిస్తున్నాయి.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com